Follow: @ANNTELUGU

ANN తెలుగు

13-05-2025

# మహా పత్రిక

మంగళవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 161 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




# తెలంగాణ నెంబర్ 1

## పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం

- ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో ముందంజ
- రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాలు సృష్టించాం
- సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్
- హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి
- మునుముందు రాష్ట్రానికి మరిన్ని ప్రపంచ ఈవెంట్లు
- మిస్ వరల్డ్ పోటీల తరహాలో మరిన్ని గ్లోబల్ ఈవెంట్స్‌కు ప్లాన్: సీఎం రేవంత్
- సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం
- గవర్నర్‌తో భేటీ.. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో డిస్కషన్
- భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరణ

వివరాలు 2లో

టాప్ న్యూస్

## ఈటలకు మైండ్ దొబ్బింది


- సీఎంను తిడితే పదవి వస్తదని భ్రమ
- ఇష్టమున్నట్టు మాట్లాడితే ఊరుకోం
- ఎంపీ ఈటలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపాటు



02

## ఆ యుద్ధం ఆపింది నేనే

- భారత్-పాకిస్థాన్‌కు వార్నింగ్ ఇచ్చా
- రెండు దేశాలపై ఒత్తిడి తెచ్చా
- మరోసారి ట్రంప్ సంచలన ప్రకటన



03

## టెస్టుల్లో అద్భుతం..

- కానీ వన్డే, టీ20లలో మాత్రం వేస్ట్!




08




## ఆర్టీఐ కమిషనర్ల నియామకం

- పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బొరెడ్డి అయోధ్యరెడ్డికి బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

వివరాలు 2లో



## మా పోరాటం ఉగ్రవాదులపైనే

- ఉగ్రవాదులకు అండగా పాక్ ఆర్మీ
- పాక్ లోని రెండు ఎయిర్ బేస్ లు ధ్వంసం చేశాం
- రక్షణశాఖ అధికారుల వెల్లడి

వివరాలు 2లో



## సాగర తీరంలో.. అందాల భామలు

- బుద్ధ వనాన్ని సందర్శించిన సుందరీమణులు
- జానపద, గిరిజన నృత్య కళాకారులతో ఘన స్వాగతం
- ధ్యానం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న అందగత్తెలు
- ఫోటో షూట్ తళుకులతో మెరిసిపోయిన బుద్ధవనం
- నేడు పాతబస్తీకి మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు


వివరాలు 3లో

# అణ్వస్త్రాల బూచికి బెదరం

## పాక్ గుండెలపై దాడిచేశాం

### మళ్ళీ వస్తే.. చావుదెబ్బే

- ఉగ్రవాదులు కలలో కూడా ఊహించని దెబ్బతీశాం
- ఉగ్రవాదం ఉన్నంత కాలం పాక్ తో చర్చల్లేవ్
- జాతిని ఉద్దేశించి ప్రసంగించిన ప్రధాని మోదీ
- ఆపరేషన్ సింధూర్ విజయం మహిళలకు అంకితం



**ఢిల్లీ, మహా:**

గడిచిన నాలుగు రోజులుగా భారత సైన్యం సామర్థ్యాన్ని చూస్తున్నామని, పాక్ గుండెలపై దాడిచేసి వణికించామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్స్‌కు భయపడేది లేదనన్నారు. భారత రక్షణదళాలు చూపిన ధైర్యసాహసాలు దేశానికి తలమానికమని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి జాతినుద్దేశించి ప్రసగింస్తున్న ప్రధాని మోదీ ఈ మేరకు మాట్లాడారు. 'పహల్గాంలో ఉగ్రవాదులు మతం పేరు అడిగి మరీ చంపారు. కుటుంబసభ్యుల ముందే దారుణంగా కాల్చి చంపారు. పహల్గాం ఉగ్రదాడితో దేశమంతా నివ్వెరపోయింది. ఉగ్రవాద దాడులపై ప్రతి హృదయం జ్వలించిపోయింది. పౌరులు, పార్టీలు అన్ని ఒక్క తాటిపైకి వచ్చి ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నిలబడ్డాయి. భారతీయ మహిళల నుదుటిపై సిందూరం తుడిచేసిన వారికి ఎలాంటి బుద్ధి చెప్పాలో అదే ఆపరేషన్ సిందూర్. ఉగ్ర దాడులకు ఎలాంటి ప్రతిస్పందన ఉంటుందో ఏడో తేదీ రాత్రి భారత్ చూపించింది. నిఘావర్గాల సామర్థ్యం, శాస్త్రసాంకేతిక సామర్థ్యాన్ని దేశం చూసింది. మన దేశం అసమాన వీరత్వాన్ని ప్రదర్శించింది. సైన్యం సాహసం, పరాక్రమాన్ని దేశం చూసింది. భారత రక్షణదళాలు చూపిన ధైర్యసాహసాలు దేశానికి తలమానికం' అని నరేంద్ర మోదీ అన్నారు. రక్తం పారిన చోట జలాలు ప్రవహించవని, పాకిస్థాన్‌తో చర్చలు అంటేనే ఉగ్రవాదంపైనేనన్నారు.

**పాక్‌కు బుద్ధి చెప్పిన భారత్**

'పాక్ గర్వంగా చెప్పుకునే మిసైళ్లు, రక్షణ వ్యవస్థలను భారత్ నిర్వీర్యం చేసింది.

మిగతా 2లో

# కవితక్క.. సీఎం పక్కా

## జరగబోయేది ఇదే అంటూ మహిళల సోది జోస్యం

- ములుగు జిల్లాలో భారీ కాన్వాయ్‌తో కవిత పర్యటన
- లక్ష ఎకరాలు తాకట్టుపెడుతున్న రేవంత్
- నాపై దుష్ప్రచారం ఎవరు చేయిస్తున్నారో తెలుసు
- తెలంగాణ పాలిటిక్స్ లో కవిత సంచలనం



**హైదరాబాద్, మహా:**

రాబోయే కాలంలో సీఎం అవుతారంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు ఎరుకల నాంచారమ్మ సోది జోస్యం చెప్పడం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సోమవారం చారిత్రక రామప్ప ఆలయంలో ఎమ్మెల్సీ కవిత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. అంతకుముందు ములుగు జిల్లా రామానుజపురంలో ఎరుకల కులస్తుల ఆరాధ్య దైవమైన నాంచారమ్మ జాతరలో కవిత పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకల నాంచారమ్మలు కవిత చేయి చూసి సోది జోస్యం చెప్పారు. భవిష్యత్తులో మీరు సీఎం అవుతారంటూ వారు సోది చెప్పడంతో కవిత మురిసిపోయారు. దీంతో ఆమె అనుచరులు మరోవైపు సోషల్ మీడియాలో వైరల్ చేస్తున్నారు. సీఎం కోరికను పరోక్షంగా బయటపెట్టిన కవితక్క.. ఎరుకల నాంచారమ్మ సోది జోస్యంపై కాంగ్రెస్ మీడియా సెల్ చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా సెటైర్లు వేశారు. సీఎం కావాలనే కోరికను పరోక్షంగా కవితక్క బయట పెట్టుకుందన్నారు. ప్రచార స్టంట్‌లో భాగంగా ముందే జోస్యం చెప్పే వాళ్లకు స్క్రిప్ట్ ఇచ్చి వాళ్ళతో ప్రత్యేకంగా సీఎం అని చెప్పించుకుని తన కుటుంబానికి సోషల్ మీడియా వేదికగా సందేశం ఇచ్చారంటూ సామా పోస్ట్ చేశారు.

**నన్ను రెచ్చగొట్టకండి..**

అంతకుముందు కవిత చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి.

మిగతా 2లో

# పదవి ఫ్రస్టేషన్‌లో ఈటల

## బీజేపీలో పదవులు రాలేదని అక్కసు

- నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదు
- కేసీఆర్ అలీబాబా 40 దొంగల్లో ఈటల ఒకరు
- సీఎం రేవంత్‌ని విమర్శించే హక్కు నీకు లేదు
- విజిల్ వేస్తే నీ సంగతి మా కార్యకర్తలు చూసుకుంటారు
- ఎంపీ ఈటల రాజేందర్‌పై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఫైర్



**హైదరాబాద్, మహా:** బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌కు అధ్యక్ష పదవి రాకుండా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అడ్డుపడుతుంటే ఈటల ఆ ఫ్రస్టేషన్‌ను సీఎం రేవంత్‌రెడ్డిపై చూపిస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు. దిగజారి మాట్లాడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ఈటల రాజేందర్ వాడిన బాష చాలా దారుణంగా ఉందని మండిపడ్డారు.

మిగతా 2లో




## బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు

### ఒకరు స్క్రిప్ట్ రాసిస్తే మరొకరు డెలివరీ చేస్తారు

- వారిది ఢిల్లీ స్థాయిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగింది
- ధనిక రాష్ట్రమంటూ గత పాలకులు షో చేశారు
- ఇప్పటికీ రూ. 8 లక్షల 19 కోట్ల అప్పు ఉన్నది
- ఇదే విషయాన్ని సీఎం, డిప్యూటీ సీఎం చెప్పారు
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

02




# విరాట పర్వం

## దశాబ్దకాలం ప్రపంచ క్రికెట్ ను శాసించిన కోహ్లీ

- 14 ఏళ్ళ సుదీర్ఘకెరీర్ .. లాంగ్ ఫార్మాట్ లో తోపు
- టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పిన లెజెండ్
- అభిమానులకు ఊహించని షాక్

(మహా, నెట్ వర్క్)

14 ఏళ్ల సుదీర్ఘ కెరీర్, 123 టెస్టు మ్యాచుల అనుభవం, 9,230 పరుగులు, 30 సెంచరీలు.. ఈ లెక్కలు చాలు లాంగ్ ఫార్మాట్‌లో విరాట్ కోహ్లీ ఎంత తోపో చెప్పేందుకు. గత దశాబ్ద కాలంలో వరల్డ్ క్రికెట్‌ను శాసించిన ఈ టీమిండియా బ్యాటర్.. వన్డేలతో పాటు టెస్టుల్లోనూ దుమ్మురేపాడు.

మిగతా 3లో

# తెలంగాణ నెంబర్-1

పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానం.. ఫ్యూచర్ సిటీ నిర్మాణంతో ముందంజ

రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులు, లక్ష ఉద్యోగాలు సృష్టించాం

సాఫ్ట్‌వేర్, లైఫ్‌సైన్సెస్ రంగాల్లో జీసీసీ హబ్‌గా హైదరాబాద్

హైదరాబాద్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారండి

మునుముందు రాష్ట్రానికి మరిన్ని ప్రపంచ ఈవెంట్లు

మిస్ వరల్డ్ పోటీల తరహాలో మరిన్ని గ్లోబల్ ఈవెంట్స్‌కు ప్లాన్: సీఎం రేవంత్

సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం

గవర్నర్‌తో భేటీ.. సరిహద్దుల్లో ఉద్రిక్తతల నేపథ్యంలో డిస్కషన్

భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరణ



(మొదటిపేజీ తరువాయి)

తెలంగాణ రాష్ట్రంలో రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1గా నిలిచిందని, దేశీయంగా, అంతర్జాతీయంగా పెట్టుబడుల ఆకర్షణలో అగ్రస్థానంలో ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ మహానగరం సాఫ్ట్‌వేర్ రంగంలో, లైఫ్ సైన్సెస్ రంగంలో ఇంకా అనేక రంగాల్లో జీసీసీ (గ్లోబల్ కేపబిలిటీ సెంటర్)కు హబ్‌గా మారిందని చెప్పారు. సోమవారం నానక్ రామ్ గూడలో సొనాటా సాఫ్ట్ వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. సొనాటా సాఫ్ట్‌వేర్ సంస్థ నూతన ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించుకున్న సందర్భంగా యాజమాన్యం, ఉద్యోగులు అందరికీ శుభాభినందనలు తెలిపారు. సొనాటా సాఫ్ట్‌వేర్ అత్యాధునిక ఏఐని ఉపయోగించి పర్యావరణ వ్యవస్థలను రూపొందించడం గర్వకారణమన్నారు. హైదరాబాద్ ఏఐరెడీ డేటా సెంటర్లు, తయారీ రంగాలకు కేంద్రంగా మారిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మైక్రోసాఫ్ట్, కాగ్నిజెంట్, హెచ్‌సీఎల్ టెక్, ఇన్ఫోసిస్, విప్రో వంటి ఐటీ దిగ్గజాలు తమ క్యాంపస్‌లను విస్తరిస్తున్నాయని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వం రైతులు, మహిళలు, యువత, విద్యార్థులు, సీనియర్ సిటిజన్ల సంక్షేమం కోసం పనిచేస్తూనే పరిశ్రమలకు మద్దతు ఇస్తూ ఆర్థిక వ్యవస్థను అభివృద్ధి చేస్తోందన్నారు. డిసెంబర్ 2023 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రానికి కొత్తగా రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు, 1 లక్షకు పైగా ఉద్యోగాలు సృష్టించామని 2025లో దావోస్‌లో తెలంగాణ రూ. 1.78 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి నంబర్ 1 రాష్ట్రంగా నిలిచిందని చెప్పారు.

**తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది..**

తెలంగాణ రాష్ట్రం పోలీసింగ్, శాంతి భద్రతలు, ద్రవ్యోల్బణ నిర్వహణ, ఉద్యోగ సృష్టి, పన్ను వసూళ్లలో నంబర్ వన్‌గా ఉందని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. 66 లక్షల మంది మహిళలకు స్వయం సహాయక బృందాల ద్వారా సాధికారత, రాజీవ్ యువ వికాసం ద్వారా యువత వ్యాపారాలు, స్వయం ఉపాధికి అవసరమైన నిధులు ప్రభుత్వం అందిస్తోందన్నారు. హైదరాబాద్ ట్రాఫిక్ ఫోర్స్‌లో ట్రాన్స్‌జెండర్స్, స్వచ్ఛంద సేవకులను నియమించిన మొదటి రాష్ట్రంగా తెలంగాణ నిలిచిందన్నారు. డ్రై పోర్టు నిర్మాణం, ఆంధ్రప్రదేశ్ సముద్ర ఓడరేవుతో అనుసంధానం, ఫ్యూచర్ సిటీలో ఏఐ నగరం, యంగ్ ఇండియా స్కిల్స్, స్పోర్ట్స్ యూనివర్సిటీలు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం జరుగుతోందన్నారు. ప్రపంచంలోనే గొప్ప ఈవెంట్లలో ఒకటిగా పేరుపొందిన మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్‌లో జరుగుతున్నాయని, ఇంకా మరిన్ని ప్రపంచ ఈవెంట్‌లను తెలంగాణ ప్రభుత్వం ప్లాన్ చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రైజింగ్ కార్యాచరణ ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా సాగుతోందన్నారు. ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా ఎదగడంలో, హైదరాబాద్‌ను అత్యద్భుత నగరంగా మార్చడంలో అందరి సహకారం కోరుతున్నామన్నారు.

## గవర్నర్‌తో భేటీ..

**తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో భేటీ అయ్యారు. సోమవారం ఉదయం మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిశారు. భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో నెలకొన్న తాజా పరిస్థితులు, తెలంగాణలో భద్రత విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గవర్నర్‌కు ముఖ్యమంత్రి వివరించారు. అలాగే రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై కూడా వీరి మధ్య చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. అలాగే రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణ పెండింగ్ పడుతూ వస్తున్న నేపథ్యంలో ఈ భేటీ రాజకీయంగానూ ఉత్కంఠగా మారింది.**

# బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలు

ఒకరు స్క్రిప్ట్ రాసిస్తే మరొకరు డెలివరీ చేస్తారు

వారిది ఢిల్లీ స్థాయిలో మ్యాచ్ ఫిక్సింగ్ జరిగింది

ధనిక రాష్ట్రమంటూ గత పాలకులు షో చేశారు

ఇప్పటికీ రూ. 8 లక్షల 19 కోట్ల అప్పు ఉన్నది

ఇదే విషయాన్ని సీఎం, డిప్యూటీ సీఎం చెప్పారు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**ఖమ్మం, మహా:** ధనిక రాష్ట్రం అంటూ గత పాలకులు షో చేశారని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే లోగుట్టు మొత్తం బయట పడిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తినడానికి తిండి లేకున్నా మీసాలకు సంపెంగ నూనె రాసి ప్రజలను మభ్య పెట్టారని కామెంట్స్ చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒకే తాను ముక్కలని, ఒకరు స్క్రిప్ట్ రాసిస్తే మరొకరు డెలివరీ చేస్తారని విమర్శించారు. ఆ రెండు పార్టీల ఢిల్లీ స్థాయిలోనే మ్యాచ్ ఫిక్సింగ్ జరిగిందని వ్యాఖ్యానించారు. సోమవారం ఉదయం మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో జరుగుతున్న రిటైనింగ్ వాల్ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పుల చిట్టా చూసి బాధేసిందని, దాదాపు రూ. 8 లక్షల 19 కోట్ల అప్పు ఉందని వెల్లడించారు. ఇదే విషయాన్ని అసెంబ్లీ సాక్షిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారని, ఈ రోజు ఉన్న పరిస్థితిని కూడా సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు తెలియాలనే చెప్పారని గుర్తు చేశారు. ఇంటి పెద్దగా కుటుంబాన్ని సక్రమంగా నడిపించే ప్రయత్నం చేస్తున్నామని, క్యాన్సర్ సోకితే ఒప్పుకోవాలని బయటకు తెలియకపోతే రోగం ముదురుతుందని పేర్కొన్నారు. ఇదే నిజాన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా ఒప్పుకోవాలని పేర్కొన్నారు. పొద్దున లేస్తే అధికార కాంగ్రెస్‌పై మీద ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని దుయ్యబట్టారు. సీతారామ ప్రాజెక్టు పనులు తాము పూర్తిచేస్తే కాంగ్రెస్ పార్టీ నీళ్లు చల్లుకుంటుందన్న బీఆర్ఎస్ నేతల మాటలకు పొంగులేటి గట్టి కౌంటర్ ఇచ్చారు. 90 శాతం పనులు పూర్తిచేస్తే ఇంకా 40 శాతం పనులు ఎలా మిగిలి ఉంటాయని ప్రశ్నించారు. కనీసం డ్రైరన్ కూడా చేయని బీఆర్ఎస్ నాయకులు మోటార్లు బిగించారని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. మేం తప్ప ఎవరూ ఏమి చేయలేదనే భావనలో బీఆర్ఎస్ నాయకులు ఉన్నారని, చివరకు గాలిని కూడా మేమే కనుగొన్నామని అంటారేమోనని ఎద్దేవా చేశారు. గాలిని, నీటిని, ప్రజలు తినే ఆహారాన్ని మేమే కనుగొన్నామని అంటే ఎలా అని ప్రశ్నించారు.

**ఆర్భాటంగా జీవో ఇచ్చి..**

కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రెడిట్ రావద్దని విపక్షాలు కుట్రలకు పాల్పడుతున్నాయని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. తెరవెనుక ఉండి కొందరు రైతులను ఉసిగొలుపుతున్నారని ప్రతిపక్ష నాయకులపై ధ్వజమెత్తారు. ఎవరెవరు కుట్రలకు పాల్పడుతున్నారో అన్ని విషయాలు అధికారుల వద్ద పూర్తి సమాచారంతో ఉందని, ప్రజలు ఇప్పటికే బుద్ధి చెప్పారని, ఇకనైన సక్రమంగా మసలుకోవాలని హితవు పలికారు. గతేడాది అకాల వర్షాలకు మున్నేరు పరీవాహక ప్రాంతాల్లో నివాసముండే వేలాది కుటుంబాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని, సీఎం రేవంత్ రెడ్డి సహా అనేక మంది మంత్రులు మున్నేరు బాధితులను పరామర్శించి, ఆదుకుని రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను వేగం చేశామన్నారు. తక్కువ ధరకు వస్తుందని ఇక్కడ భూములు కొనుగోలు చేసి ఇండ్లు కట్టుకున్న పేదలకు రిటైనింగ్ వాల్‌తో భరోసా ఉంటుందన్నారు. ఏ ఒక్కరికీ అన్యాయం జరగకుండా రివర్ ఫ్రంట్ కాలనీలో చోటు కల్పిస్తామని, 450 నుంచి 500 ఎకరాల్లో ఇండ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం భావిస్తున్నది రిటైనింగ్ వాల్ నిర్వాసితులకు అందులో స్థానం కల్పిస్తామని చెప్పారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా జీవో ఇచ్చి వదిలేస్తే రిటైనింగ్ వాల్ ప్రియారిటీని గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రెండు వైపులా 17 కిలోమీటర్ల మేర భవిష్యత్‌లో ఎలాంటి ఇబ్బంది కలగకుండా శాశ్వత పరిష్కారంగా రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు.

# కవితక్క.. సీఎం పక్కా



(మొదటిపేజీ తరువాయి)

తనపై కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, ఈ కుట్రల వెనుక ఎవరున్నారో తనకు తెలుసని, సరైన సమయం వచ్చినప్పుడు అన్ని వివరాలు బయటపెడతానని కవిత అన్నారు. అనంతరం మీడియాతో చిట్ చాట్‌గా మాట్లాడుతూ , తాను పార్టీ బలోపేతం కోసమే కృషి చేస్తున్నానని స్పష్టం చేశారు. తాను పర్యటించిన 47 నియోజకవర్గాల్లో ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలనే తాను వ్యక్తపరుస్తున్నానని, పరిస్థితుల ఆధారంగానే సామాజిక తెలంగాణ అంశాన్ని ప్రస్తావించానని వివరించారు. పార్టీపై ప్రజల్లో విశ్వాసం పెరుగుతున్న ఈ సమయంలో తనపై జరుగుతున్న దుష్ప్రచారం అభ్యంతరకరమని పేర్కొన్నారు. నన్ను రెచ్చగొట్టకండి అంటూ కవిత తీవ్రంగా స్పందించారు. ఆరు నెలలు జైల్లో ఉన్నది సరిపోదా? ఇంకా నన్ను ఇబ్బంది పెడతారా? అని ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను రెచ్చగొడితే మరింత గట్టిగా స్పందిస్తానని హెచ్చరించారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారంపై పార్టీ నాయకత్వం స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**భూములు కుదువపెట్టే కుట్ర..**

టీజీఐఐసీ పరిధిలో లక్షా 75వేల ఎకరాలను తాకట్టు పెట్టేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్లాన్ వేశారని, తన వద్ద నిర్దిష్టమైన ఆధారాలు ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత వ్యాఖ్యానించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. టీజీఐఐసీని ప్రైవేటు లిమిటెడ్ నుంచి పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చడానికి ప్రభుత్వం రహస్య జీవోను విడుదల చేసిందని ఆరోపించారు. కంపెనీ హోదాను మార్చడం ద్వారా మరిన్ని వేల కోట్ల రుణం పొందాలన్నది ప్రభుత్వ ఆలోచన అని అన్నారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజిలో కుదువపెట్టే కుట్ర జరుగుతోందని, పెద్ద మొత్తంలో అప్పులు తీసుకోడానికి టీజీఐఐసీ ద్వారా ద్వారాలు తెరిచారని కవిత అన్నారు. కంపెనీ హోదా మార్పు విషయాన్ని ప్రజలకు చెప్పకుండా ఎందుకు దాచిపెట్టారని ఆమె ప్రశ్నించారు. తెలంగాణ భూములను స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో తాకట్టు పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందన్నారు. స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో నష్టం జరిగితే తెలంగాణలో జమా చేసుకున్న భూముల భవితవ్యం ఏమిటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల భవిష్యత్తుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కనీస ఆలోచన చేయకపోవడం దారుణమన్నారు. టీజీఐఐసీని పబ్లిక్ లిమిటెడ్ కంపెనీగా మార్చే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. గత 16 నెలల కాంగ్రెస్ పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రూ 1.8 లక్షల కోట్లకుపైగా అప్పులు చేశారని, తెచ్చిన అప్పులతో ఒక్క పథకాన్ని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని, అభివృద్ధికి వెచ్చించలేదని విమర్శించారు.

# పదవి ఫ్రస్టేషన్‌లో ఈటల



(మొదటిపేజీ తరువాయి)

సోమవారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. గతంలో దేవాలయాల భూములను కబ్జా చేశారని ఈటలపై కేసు నమోదు అయిందని చెప్పారు. సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నందుకు తమ ప్రభుత్వం పడిపోతుందో చెప్పాలని ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో తరిమేస్తే బీజేపీలోకి ఈటల రాజేందర్ పోయారని అన్నారు. మళ్లీ బీఆర్ఎస్‌లోకి వెళ్లే ఆలోచనలో ఈటల రాజేందర్ ఉన్నారని ఆరోపించారు. ఒక్క విజిల్ వేస్తే ఈటల సంగతి ఏంటో తమ కార్యకర్తలు చూసుకుంటారని హెచ్చరించారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగల్లో ఈటల ఒకరని ఆరోపించారు. ఈటల రాజేందర్, మాజీ మంత్రి కేటీఆర్ వాఖ్యలు ఒకేలా ఉన్నాయని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.

**ప్రభుత్వం ఎందుకు పడిపోతుంది?**

హైడ్రా గురించి మాట్లాడే ఈటల రాజేందర్‌కు లేదని టీపీసీసీ చీఫ్ అన్నారు. బీసీ బిడ్డగా కేసీఆర్ అడుగులకు మడుగులు ఒత్తిన విషయం గుర్తు లేదా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో చేతకాని, దద్దమ్మ మంత్రిగా ఉన్న ఈటలకు రాజేందర్‌కు రేవంత్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక హక్కు, అర్హత లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు పడిపోతుందే చెప్పాలని నిలదీశారు. 60 వేల ఉద్యోగాలు ఇచ్చినందుకు కాంగ్రెస్ పార్టీ పడిపోతుందా? ప్రశ్నించారు. తెలంగాణను దివాలా తీయించిన కేసీఆర్ అలీబాబా 40 దొంగల్లో ఈటల ఒకరని ఘాటుగా విమర్శించారు. విద్య, వైద్య రంగాల్లో తెలంగాణ అభివృద్ధి చెందుతోందని, ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం సమర్థంగా పాలన సాగిస్తోందని అన్నారు. ఎంపీ ఈటల, కేంద్రమంత్రి బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ నాయకులు అడుగడుగునా అడ్డుపడుతున్నారని, బీసీ బిడ్డలుగా ఈటల, బండి సంజయ్‌లను ఎవరూ అంగీకరించే పరిస్థితి లేదని విమర్శించారు. బీసీ బిల్లు విషయంలో బీజేపీ వైఖరిని బీసీ సమాజం క్షమించదని అన్నారు. తప్పులు ఎత్తి చూపాలని, సద్విమర్శలు చేయాలని, కానీ స్వార్థంతో నోటికొచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. బీజేపీ నేతలు ఈటల, బండి సంజయ్ ఏమి మాట్లాడుతున్నారో వారికే అర్థం కావడం లేదన్నారు. తెలంగాణ అభివృద్ధికి బీజేపీ నేతలు అడుగడుగునా అడ్డు పడుతున్నారని మండిపడ్డారు.

# మా పోరాటం ఉగ్రవాదులపైనే ఉగ్రవాదులకు అండగా పాక్ ఆర్మీ

పాక్ లోని రెండు ఎయిర్ బేస్ లు ధ్వంసం చేశాం

: రక్షణశాఖ అధికారుల వెల్లడి

**మహా:** 'ఆపరేషన్ సిందూర్ 'లో భాగంగా మే 7న జరిపిన దాడుల్లో ఉగ్ర స్థావరాలనే లక్ష్యంగా చేసుకున్నట్లు రక్షణశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులపైనే తమ పోరు అని 'ఆపరేషన్ సిందూర్'పై నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై దాడుల వీడియోలను అధికారులు ప్రదర్శించారు. పాకిస్థాన్ సేనలు ఉగ్రవాదులకు అండగా నిలిచాయని, ఈ పోరాటాన్ని తమ పోరాటంగా మలచుకున్నాయని పేర్కొన్నారు. దీంతో భారత సైన్యం దీటుగా జవాబు ఇచ్చిందని చెప్పారు. పాకిస్థాన్ సైన్యానికి ఏదైనా నష్టం వాటిల్లితే దానికి వారే బాధ్యులని స్పష్టం చేశారు. పాకిస్థాన్ దాడుల సమయంలో భారత గగనతల రక్షణ వ్యవస్థలు శత్రుదుర్భేద్యంగా నిలిచాయని, దాయాది ఆటలు సాగనివ్వలేదన్నారు. అనంతరం పాక్‌లోని నూర్‌ఖాన్, రహీమ్‌యార్‌ఖాన్ ఎయిర్‌బేస్‌లపై దాడి దృశ్యాలను ప్రదర్శించారు.

**పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతం: ఏకే భారతి**

''పాకిస్థాన్, పీవోకేలో ఉగ్రవాదుల స్థావరాలను ధ్వంసం చేశాం. పీవోకేలో భారత్ చేపట్టిన ఆపరేషన్ విజయవంతమైంది. ఉగ్రవాదుల శిబిరాలే లక్ష్యంగా మనం యుద్ధం చేశాం. అత్యాధునిక క్షిపణి రక్షక వ్యవస్థలతో పాక్ క్షిపణులు, డ్రోన్‌లను తిప్పికొట్టాం. మన సైన్యానికి, ప్రజలకు పెద్దగా నష్టం జరగకుండా చూశాం. స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఆకాశ్‌ను ఈ ఆపరేషన్‌లో సమర్థంగా వినియోగించాం. పాకిస్థాన్‌కు చెందిన సామాన్య పౌరులకూ ఎలాంటి నష్టం చేయలేదు. అదే సమయంలో పాకిస్థాన్ వైపు నుంచి దాడులను సమర్థంగా తిప్పికొట్టాం. చైనా తయారు చేసిన పీఎల్ 15 క్షిపణిని నేలకూల్చాం. పాకిస్థాన్‌కు చెందిన అనేక డ్రోన్లు, మిస్సైళ్లను కూల్చివేశాం. ఉగ్రవాదంపై పోరాటంలో పాక్ సైన్యం జోక్యం చేసుకుంటే తిప్పికొట్టాం. కరాచీ సమీపంలోని లక్ష్యాలపైనా దాడులు చేశాం'' అని ఎయిర్ మార్షల్ ఏకే భారతి వెల్లడించారు.



**పటిష్ఠ నిఘాతో దాడులను తిప్పికొట్టాం.. వైస్ అడ్మిరల్ ప్రమోద్**

భారత్ వైపు గగనతల దాడులను తక్షణమే పసిగట్టి నిలువరించామని వైస్ అడ్మిరల్ ప్రమోద్ తెలిపారు. ఎయిర్‌క్రాఫ్ట్ కేరియర్లు, రాడార్లు ఉపయోగించామన్నారు. ఫ్లీట్, ఎయిర్ డిఫెన్స్‌ను సమర్థంగా వినియోగించామని చెప్పారు. డ్రోన్లు, హైస్పీడ్ మిస్సైళ్లను వినియోగించినట్లు వెల్లడించారు. నౌకాదళ అడ్వాన్స్ రాడార్ల ద్వారా పాక్ డ్రోన్లను గుర్తించగలిగినట్లు పేర్కొన్నారు. ''వందల కి.మీ దూరంలో ఉన్న శత్రుసేనల విమానాలను దగ్గరకు రాకుండా అడ్డుకున్నాం. త్రివిధ దళాలు సమన్వయంతో పనిచేశాయి. మన స్వదేశీ ప్రతిస్పందన దాడి వ్యవస్థ చాలా బలమైంది. సైన్యానికి అండగా నిలిచిన 140 కోట్ల మంది ప్రజలకు ధన్యవాదాలు. ఎలాంటి దాడులనైనా తిప్పికొట్టేందుకు సైన్యం సర్వసన్నద్ధంగా ఉంది'' అని వైస్ అడ్మిరల్ ప్రమోద్ స్పష్టం చేశారు. కొన్నేళ్లుగా ఉగ్రవాదం తీరులో మార్పు వచ్చిందని.. ఉగ్రవాదులు అమాయకులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆర్మీ డీజీఎంవో రాజీవ్ ఘాయ్ అన్నారు.




# ఆర్టీఐ కమిషనర్ల నియామకం

- పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బొరెడ్డి అయోధ్యరెడ్డికి బాధ్యతలు
- ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

**హైదరాబాద్, మహా:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలకమైన నియామకాల్లో మరో ముందడుగు వేసింది. రాష్ట్ర సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కమిషనర్లుగా నలుగురిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. గత కొంతకాలంగా ఈ పదవులు ఖాళీగా ఉండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నూతనంగా నియమితులైన వారిలో పీవీ శ్రీనివాసరావు, మొహసినా పర్వీన్, దేశాల భూపాల్, బొరెడ్డి అయోధ్యరెడ్డి ఉన్నారు. పౌరులకు సమాచారం అందించడంలో ఆర్టీఐ చట్టం కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. ఈ నలుగురు కమిషనర్ల నియామకానికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు ప్రభుత్వం విడుదల చేసింది. వీరు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రభుత్వ కార్యకలాపాల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంచడంలో సమాచార కమిషన్ పాత్ర అత్యంత ముఖ్యమైనది. కొంతకాలంగా సమాచార కమిషన్ లో పలు కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో పలు ఫిర్యాదుల పరిష్కారం కోసం పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. అందుకోసం అర్హులను ఎంపిక చేసేందుకు కసరత్తు చేసింది. పలువురు పేర్లతో జాబితాను రాజ్ భవన్‌కు పంపింది. గవర్నర్ ఆమోదంతో ఆర్టీఐ కమిషనర్ల భర్తీని చేపట్టింది.

# అణ్వాస్త్రాల బూచికి బెదరం

(మొదటిపేజీ తరువాయి)

వైమానిక స్థావరాలు, రాడార్ స్టేషన్లలో మన మిస్సైళ్లు విధ్వంసం సృష్టించాయి. పాక్ యుద్ధవిమానాలు గాలిలోకి ఎగరలేని స్థితిని కల్పించింది. దాయాది మళ్లీ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా భారత్ బుద్ధిచెప్పింది. భారత్ ప్రతిచర్యలకు పాకిస్థాన్ బెంబేలెత్తిపోయింది. కాల్పుల విరమణ కోసం పాక్ ప్రపంచం మొత్తాన్ని వేడుకుంది. పాక్ డీజీఎంవో కాల్పుల విరమణ చర్చలకు పరుగెత్తుకుంటూ వచ్చారు. భారత త్రివిధ దళాలు సర్వసన్నద్ధంగా ఉన్నాయి. పాక్ ఎలాంటి దుస్సాహసానికి తెగబడినా భారత్ చావుదెబ్బ కొడుతుంది. ఉగ్రవాదంపై భారత్ వైఖరిని మన ప్రతిచర్యలే స్పష్టం చేశాయి. సర్జికల్ స్ట్రయిక్స్, బాలాకోట్ దాడులు, ఆపరేషన్ సిందూర్ మన వైఖరిని స్పష్టం చేశాయి. అని నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

## ఉగ్రవాదులకు కలలో కూడా ఊహించని దెబ్బ

**'ఉగ్రవాదులు కలలో కూడా ఊహించనంత దారుణంగా దెబ్బతీశాం. ఉగ్రవాదులు, వారి సానుభూతిపరులకు భారత్ తానేం చేస్తుందో చెప్పింది. పాతికేళ్లుగా పాక్‌లో విచ్చలవిడిగా ఉగ్రవాదులు తిరుగుతున్నారు. పాక్‌లోని ఉగ్రతండాలను భారత్ ఒక్క దెబ్బతో తుడిచిపెట్టింది. పాక్ నుంచి కుట్రలు పన్నుతున్న వారిని తుదముట్టించాం. భారత్ దెబ్బకు పాకిస్థాన్ నిరాశా, నిస్పృహల్లో కూరుకుపోయింది. భారత్ దెబ్బతో పాకిస్థాన్ అచేతనావస్థకు చేరుకుంది. ఎటూ పాలుపోని పాక్, భారత్‌లోని జనావాసాలపై దాడికి దిగింది. భారత్‌లోని జనావాసాలు, పాఠశాలలపై దాడికి దిగింది' అని మోదీ అన్నారు.**

# ఈటలకు మైండ్ దొబ్బింది

సీఎంను తిడితే పదవి వస్తదని భ్రమ.. ఇష్టమున్నట్టు మాట్లాడితే ఊరుకోం

ఎంపీ ఈటలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపాటు

**మహా:** పార్టీలో ఉన్న ఫ్రస్టేషన్ సీఎం రేవంత్ రెడ్డిపై చూపించడం కరెక్ట్ కాదని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌పై భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి ఎంపీ ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక వీడియో విడుదల చేశారు. ఈటల రాజేందర్ మీరు కమ్యూనిస్టు భావజాలం ఉండి బీజేపీలోకి వెళ్లారని గుర్తు చేశారు. బీజేపీలో లెఫ్ట్ వింగ్ నుంచి రైట్ వింగ్‌కు పోవడం వల్ల మీ రైట్ మెదడు దొబ్బినట్లు ఉందని సెటైర్లు వేశారు. బీఆర్ఎస్‌లో పంచాయతీ పెట్టుకుని బీజేపీలోకి వెళ్లి అక్కడ పరిస్థితి అర్థం కావడం లేదని చెప్పారు. పార్టీ అధ్యక్ష పదవి వస్తుందని, సీఎం అయిపోవచ్చనే పిచ్చి ఆలోచనతో ఈటల ఉన్నారని అన్నారు. కానీ బీజేపీలోని సీనియర్ నేతలు ఈటలను లాస్ట్ బెంచ్‌కు పరిమితం చేశారని అన్నారు. ఇవన్నీ ఒత్తిళ్లు తీసుకొచ్చి సీఎం రేవంత్ రెడ్డిపై వేయడం సరియైనది కాదని సూచించారు. మీ సమస్య అంతా బీజేపీ పార్టీలో ఉంది.. కానీ అది పట్టించుకోవడం లేదన్నారు. ఇక సీఎం రేవంత్‌రెడ్డిని తిడితేనే పదవులు వస్తాయని ఈటల భ్రమిస్తున్నారని ఆరోపించారు. మీ అధిష్ఠానం వద్ద మంచి పేరు లేదు.. మీ ప్రధాన శత్రువు బీజేపీనే అని ఎంపీ సూచనలిచ్చారు.

# సాగర తీరంలో.. అందాల భామలు

## బుద్ధ వనాన్ని సందర్శించిన సుందరీమణులు

జానపద, గిరిజన నృత్య కళాకారులతో ఘన స్వాగతం
ధ్యానం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్న అందగత్తెలు
ఫోటో షూట్ తళుకులతో మెరిసిపోయిన బుద్ధవనం
నేడు పాతబస్తీకి మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు



**మహా:** మిస్ వరల్డ్2025 పోటీల్లో భాగంగా సోమవారం షెడ్యూల్ మేరకు నాగార్జున సాగర్ ప్రాజెక్టు, బుద్ధవనం సందర్శించారు. మార్గమధ్యంలో దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలోని వెల్లంకి ఫుడ్స్ ఫామ్ హౌస్ వద్ద వారికి విశ్రాంతి ఏర్పాటు చేశారు. అనంతరం మిస్ వరల్డ్ బృందం సాగర్‌కు చేరుకుంది. వారికి విజయ విహార్ అతిథి గృహంలో బస ఏర్పాటు చేశారు. సాగర తీరంలో బుద్ధవనంలో అందగత్తెల ఫోటో షూట్ నిర్వహించారు. కంటెస్టులోని ఆసియా ఓషియానా గ్రూప్ 4లోని 22 దేశాల సుందరీ మణులు హాజరయ్యారు. బుద్ధ వనంలో మిస్ వరల్డ్ కాంటెస్టెంటకు జానపద, గిరిజన నృత్య కళాకారులతో ఘన స్వాగతం పలికారు. ఆసియా ఒసియాన దేశాలకు చెందిన ఇండియా, బంగ్లాదేశ్, కాంబోడియా మయన్మార్, వియత్నాం, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ ,ఇండోనేషియా, జపాన్ , కజకిస్తాన్, కిర్గిస్తాన్, లెబనాన్, మంగోలియా, నేపాల్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్, సింగపూర్, శ్రీలంక, టర్కీ, చైనా, థాయిలాండ్, ఆర్మేనియా దేశాల కాంటెస్టర్లు సాగర్.. బుద్ధ వనం సందర్శించారు. మిస్‌వరల్డ్ పోటీదారులు బౌద్ధ థీమ్‌పార్క్‌లోని స్తూపంలో బుద్ధుని విగ్రహాల చెంత జరిగిన ధ్యానం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాత్రి డిన్నర్ తర్వాత మిస్ వరల్డ్ బృందం హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. వివిధ దేశాల అందగత్తెల సందడితో సాగర తీరం.. బుద్ధ వనం మరింత శోభాయామానమైంది. అలంకరణ విద్యుత్ దీపాకాంతుల వెలుగులకు పోటీగా ప్రపంచ సుందరిమణుల అందాలు తళుకులతో బుద్దవనం మెరిసిపోయింది. ఆచార్య నాగార్జునుడు ఆధ్యాత్మిక, విద్యాకేంద్రంగా గొప్ప ప్రాచీన నాగరికతకు నెలవై.. కృష్ణవేణి తరంగాల సోయగాలతో విలసిల్లుతున్న నాగార్జున సాగర్ ప్రపంచ దేశాల అందగత్తెల సందర్శనతో మరింత పర్యాటక శోభను చాటింది. చార్మినార్ వద్ద భారీ భద్రత మిస్ వరల్డ్ సుందరీమణులు చార్మినార్‌ను సందర్శించనున్న నేపథ్యంలో అక్కడా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

**నేడు పాతబస్తీకి..**

మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన వేర్వేరు దేశాల అందగత్తెలు నేడు పాతబస్తీకి రానున్నారు. చార్మినార్ వద్ద హెరిటేజ్ వాక్ జరిపిన అనంతరం లాడ్ బజార్‌లో ఎంపిక చేసిన గాజుల దుకాణాలను సందర్శించనున్నారు. ఆ తరువాత చౌమహల్లా ప్యాలెస్‌లో డిన్నర్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు ఉన్నతాధికారులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. చార్మినార్ వైపు వెళ్లే పలు రహదారులపై వాహనాలను మళ్లించనున్నారు. మదీనా చౌరస్తా నుంచి చార్మినార్ వరకు, లాడ్ బజార్, చౌమహల్లా ప్యాలెస్ వద్ద పదిహేను వందల మందికి పైగా పోలీసు సిబ్బందితో భద్రతా ఏర్పాట్లు చేశారు.

# పక్కా ప్రణాళికతో ముందుకు

## కమర్షియల్ టాక్స్ లక్ష్యాలను చేరుకుంది


గతేడాదితో పోలిస్తే కమర్షియల్ టాక్స్ శాఖలో 6 శాతం ప్రగతి
ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. రెవెన్యూ వృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష
మంత్రులు ఉత్తమ్, శ్రీధర్ బాబు, జూపల్లి హాజరు



**హైదరాబాద్, మహా:** మార్చి నెలలో సీఎస్‌టీ, వీఏటీ ఓవరాల్ గ్రోత్ రూ.600 కోట్ల ఆదాయం లక్ష్యం పెట్టుకోగా సుమారు రూ. 500 కోట్ల ఆదాయం రాష్ట్ర ఖజానాకు సమకూరిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భవిష్యత్‌లోనూ పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అధికారులకు సూచించారు. గత సంవత్సరంతో పోలిస్తే కమర్షియల్ టాక్స్ శాఖలో 6 శాతం ప్రగతి కనిపించిందని, ఇది ఒక మంచి పరిణామన్నారు. సోమవారం బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన రిసోర్స్ మొబలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ సమావేశం జరగగా కమిటీ సభ్యులు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అపార్టుమెంట్లు, ప్లాట్స్ విక్రయాల్లో మంచి ప్రగతి కనిపిస్తున్నప్పటికీ వ్యవసాయ భూములు, ఓపెన్ ప్లాట్స్ విక్రయాల్లో ఆశించినంత ప్రగతి లేదన్నారు. రవాణా శాఖలో కొత్తగా తీసుకొచ్చిన ఆటోమేటిక్ నెంబర్ ప్లేట్ రికగ్నిజేషన్ వివిధ శాఖల్లోనూ విస్తృతంగా వినియోగించుకుని, పెద్ద మొత్తంలో తనిఖీలు చేపట్టాలన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఉన్న సొసైటీల ద్వారా ఇసుక అమ్మకాలు జరపాలని, నిజమైన వారిని గుర్తించి ట్రైబల్ సొసైటీలో సభ్యులుగా చేర్చాలన్నారు. ఈ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్, సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.


# మావోయిస్టులకు భారీ దెబ్బ

ఎన్‌కౌంటర్‌లో 20 మంది మృతి
11 మృతదేహాలు కుటుంబ సభ్యులకు అప్పగింత



**మహా:** ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. సోమవారం జరిగిన ఈ ఎన్‌కౌంటర్‌లో 20 మంది మావోయిస్టులు మృతి చెందారు. బీజాపూర్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టులు ఉన్నారంటూ భద్రతా బలగాలకు నిఘా వర్గాల నుంచి సమాచారం అందింది. ఈ నేపథ్యంలో బీజాపూర్ అటవీ ప్రాంతంలో పోలీసులతోపాటు భద్రతా బలగాలు కూంబింగ్ నిర్వహించాయి. ఆ క్రమంలో భద్రతా బలగాలు తారసపడడంతో.. మావోయిస్టులు కాల్పులు ప్రారంభించారు. దీంతో భద్రతా బలగాలు సైతం వెంటనే స్పందించి కాల్పులు ప్రారంభించాయి. దీంతో ఇరు వైపులా కొన్ని గంటల పాటు హోరాహోరీగా కాల్పులు జరిగాయి. అనంతరం మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. దాంతో భద్రతా బలగాలు పరిసర ప్రాంతాల్లో కూంబింగ్ చేపట్టాయి. అందులోభాగంగా ఆ ప్రాంతంలో 20 మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు కనుగొన్నాయి. 11 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మిగిలిన మృతదేహాల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

# విరాట పర్వం




## దశాబ్దకాలం ప్రపంచ క్రికెట్ ను శాసించిన కోహ్లీ

14 ఏళ్ళ సుదీర్ఘకెరీర్ ..
లాంగ్ ఫార్మాట్ లో తోపు
టెస్ట్ క్రికెట్ కు గుడ్ బై చెప్పిన లెజెండ్
అభిమానులకు ఊహించని షాక్

(మొదటిపేజీ తరువాయి)

అలాంటోడు లాంగ్ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఇక నుంచి వన్డేల్లో మాత్రమే కొనసాగుతానని క్లారిటీ ఇచ్చాడు. సుదీర్ఘ కెరీర్‌లో తనకు సహకరించిన బీసీసీఐ, ఫ్యామిలీ మెంబర్స్, ఫ్యాన్స్‌కు అతడు థ్యాంక్స్ చెప్పాడు. విరాట్ రిటైర్మెంట్‌తో భారత క్రికెట్‌కు అతడు అందించిన సేవలు, ఆడిన బ్యూటిఫుల్ నాక్స్‌ను అభిమానులు తలచుకుంటున్నారు.

### అభిమానులకు ఊహించని షాక్

టీమిండియా టాప్ బ్యాటర్ విరాట్ కోహ్లీ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. అభిమానులకు ఊహించని షాక్ ఇచ్చాడు. టెస్టు క్రికెట్‌కు అతడు గుడ్‌బై చెప్పేశాడు. 14 ఏళ్లుగా టెస్టుల్లో భారత జట్టుకు ఆడుతూ వచ్చానని.. ఇది తనకు దక్కిన గౌరవమని కోహ్లీ చెప్పాడు. ఇన్నేళ్లు లాంగ్ ఫార్మాట్‌లో కొనసాగుతానని అనుకోలేదన్నాడు. ఈ జర్నీలో ఎన్నో విషయాలు నేర్చుకున్నానని.. ఇది తనను చాలా విధాలుగా మార్చిందని, ఎన్నో విలువైన పాఠాలు నేర్పిందన్నాడు విరాట్. దీన్ని అంత ఈజీగా మర్చిపోలేనంటూ సోషల్ మీడియాలో పెట్టిన పోస్ట్‌లో ఎమోషనల్ అయిపోయాడు కింగ్. టెస్ట్ టీమ్ కోసం ఏమేం చేయాలో అంతా చేశానని చెప్పుకొచ్చాడు. భారత జట్టు తనకు ఎంతో ఇచ్చిందని, పూర్తి కృతజ్ఞతా భావంతో టెస్ట్ టీమ్‌ను వీడుతున్నానని కోహ్లీ పేర్కొన్నాడు. ఈ ప్రయాణంలో తనకు సహకరించిన వారందరికీ అతడు థ్యాంక్స్ చెప్పాడు. టెస్ట్ కెరీర్ విషయంలో హ్యాపీగా ఉన్నానని వివరించాడు విరాట్.

### బీసీసీఐ తీరు నచ్చకనే..


ఉన్నట్టుండి విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బీసీసీఐ తీరుకు విసిగిపోయే విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడని కొందరంటే.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ టార్చర్ తట్టుకోలేకనే గుడ్‌బై చెప్పాడని మరికొందరు అంటున్నారు. మరికొందరు మాత్రం కుటుంబానికి ఎక్కువ సమయం ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడని కామెంట్ చేస్తున్నారు. అనుష్క శర్మ ఒత్తిడి కారణంగానే విరాట్ కోహ్లీ ఆట నుంచి తప్పుకున్నాడని పోస్ట్‌లు పెడుతున్నారు. తన ఇద్దరు పిల్లలు పెరుగుతుండటంతో.. వారితో ఎక్కువ సేపు గడపాలని విరాట్ భావించాడనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.

### ఇకపై వన్డేల్లోనే..

భారత కెప్టెన్ రోహిత్ శర్మ ఇటీవలే టెస్టులకు గుడ్‌బై చెప్పాడు. అతడి బాటలోనే కోహ్లీ నడుస్తున్నాడని, లాంగ్ ఫార్మాట్ నుంచి తప్పుకోవాలని అతడు డిసైడ్ అయ్యాడని వార్తలు వచ్చాయి. ఇంకొన్నాళ్లు ఆడాలని, కనీసం ఇంగ్లండ్ సిరీస్ వరకు కంటిన్యూ అవ్వాలని కింగ్‌ను బీసీసీఐ కోరిందని సమాచారం. అయినా ఎవరి మాట వినని కోహ్లీ.. రిటైర్ అవుతున్నట్లు తాజాగా అనౌన్స్ చేశాడు. ఆల్రెడీ టీ20ల నుంచి తప్పుకున్న స్టార్ బ్యాటర్.. ఇప్పుడు లాంగ్ ఫార్మాట్ నుంచీ వైదొలిగాడు. ఇక మీదట వన్డేల్లో మాత్రమే విరాట్ బ్యాటింగ్ మెరుపుల్ని చూడగలం. ఇది తలచుకొని అభిమానులు ఎమోషనల్ అవుతున్నారు. హ్యాపీ రిటైర్మెంట్ లెజెండ్ అని కామెంట్స్ చేస్తున్నారు.

### బీసీసీఐ తీరు నచ్చకనే..

ఉన్నట్టుండి విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించడంపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బీసీసీఐ తీరుకు విసిగిపోయే విరాట్ కోహ్లీ రిటైర్మెంట్ ప్రకటించాడని కొందరంటే.. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ టార్చర్ తట్టుకోలేకనే గుడ్‌బై చెప్పాడని మరికొందరు అంటున్నారు. మరికొందరు మాత్రం కుటుంబానికి ఎక్కువ సమయం ఇచ్చేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాడని కామెంట్ చేస్తున్నారు. అనుష్క శర్మ ఒత్తిడి కారణంగానే విరాట్ కోహ్లీ ఆట నుంచి తప్పుకున్నాడని పోస్ట్‌లు పెడుతున్నారు. తన ఇద్దరు పిల్లలు పెరుగుతుండటంతో.. వారితో ఎక్కువ సేపు గడపాలని విరాట్ భావించాడనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది.



## అనుష్క శర్మ భావోద్వేగ పోస్ట్

విరాట్ కోహ్లీ టెస్ట్ రిటైర్మెంట్‌పై ఆయన సతీమణి అనుష్క శర్మ స్పందించారు. టెస్టులు ఆడుతున్నప్పుడు విరాట్ కోహ్లీ రిటైర్ కావాలని అనుష్క కోరుకుంది. కానీ విరాట్ కోహ్లీ అలా చేయలేదు. అనుష్కశర్మ ఇన్‌స్టాలో ఇలా రాసుకొచ్చింది. " అభిమానులు కోహ్లీ రికార్డులు, మైలురాళ్ల గురించి మాట్లాడుకుంటారు. కానీ నేను నువ్వు ఎప్పుడూ చూపించని కన్నీళ్లను, ఎవరూ చూడని పోరాటాలను ఈ ఫార్మాట్‌పై మీరు చూపిన ప్రేమను చూశాను. ఇదంతా నిన్ను ఎంత దూరం చేసిందో నాకు తెలుసు. ప్రతి టెస్ట్ సిరీస్ తర్వాత కొంచెం తెలివిగా, వినయంగా తిరిగి వస్తారు. మీరు ఎదగడం చూడటం ఒక అదృష్టంగా భావిస్తున్నాను. తెల్ల జెర్సీలో ఆడుతున్నప్పుడే నువ్వు రిటైర్ అవుతావని అనుకున్నాను. కానీ నువ్వు నీ మనసు మాట విన్నావు. నువ్వు ఎంతో గొప్పపేరును సంపాదించావని చెప్పాలనుకుంటున్నా." అంటూ అనుష్క శర్మ భావోద్వేగ పోస్ట్ చేశారు.



## తెలుగు రాష్ట్రాల సీఎంల స్పందన

టెస్టు క్రికెట్‌కు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వీడ్కోలు పలకడంపై తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రేవంత్ రెడ్డి స్పందించారు. ఆయన నాయకత్వ లక్షణాలు లక్షల మందికి స్ఫూర్తినిచ్చాయని కొనియాడారు. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. టెస్టు క్రికెట్ నుంచి విరాట్ కోహ్లీ రిటైర్మెంట్‌తో భారత క్రీడా చరిత్రలో ఓ అద్భుత అధ్యాయం ముగిసిందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. క్రికెట్‌లో అతడి అభిరుచి, క్రమశిక్షణ చాలా మందిలో స్ఫూర్తిని నింపాయన్నారు. విరాట్ కోహ్లీ దేశానికే గర్వకారణమని, అతడి తదుపరి ప్రయాణం.. విజయపథంలో సాగాలని ఆకాంక్షించారు. భారత క్రికెట్ చరిత్రలో 'విరాట్ కోహ్లీ' ఒక గొప్ప పేరుగా నిలిచిపోతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అద్భుతమైన క్రీడా వారసత్వాన్ని కొనసాగించాడని ప్రశంసించారు. అనేక రికార్డులు సృష్టించి, అత్యంత క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన ఆటగాడిగా గుర్తింపు తెచ్చుకున్నాడని, ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచాడని కొనియాడారు. టెస్టు క్రికెట్ నుంచి వైదొలగుతున్నందున.. మిగతా ఫార్మాట్లలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# ఖరీఫ్‌కు సిద్ధమవ్వండి

## రైతులకు విత్తనాలు, ఎరువులు అందించాలి

విత్తనాల సరఫరా స్థితిని అధికారులు పర్యవేక్షించాలి
అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచనలు



**హైదరాబాద్, మహా:** యూరియా, విత్తనాల సరఫరాలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అధికారులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. పచ్చిరొట్ట విత్తనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌కు వ్యవసాయాధికారులు కార్యచరణ సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. సచివాలయంలో సోమవారం వ్యవసాయాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఖరీఫ్ సన్నాహాలు, విత్తనాల సరఫరా, ఎరువుల నిల్వలు వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రతి మండలంలో విత్తనాల సరఫరా స్థితిని అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఖరీఫ్‌కు అవసరమైన వర్షాధార పంటల మార్గదర్శకాలు రూపొందించాలన్నారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన శాఖ, సహకార, మార్కెటింగ్ శాఖ అధికారులు, అగ్రికల్చర్, హార్టికల్చర్ యూనివర్సిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, ఖరీఫ్ సాగులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇప్పటికే తయారు చేసిన సంయుక్త కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని ఆదేశించారు. ఈ నెలాఖరు వరకు మరో 5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను ముందస్తుగా తెప్పించుకొని అందుబాటులో ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. మరో 1000 రైతు వేదికలలో దృశ్య శ్రావణ మాధ్యమాలను ఏర్పాటు చేయాలని, జూన్ 2 వరకు సీఎం చేతుల మీదుగా ప్రారంభమయ్యేలా వాటి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం అనేక పంటలకు మద్దతు ధర ప్రకటించి అక్కడితో తమ బాధ్యత పూర్తయినట్టు భావించడం సరికాదన్నారు. కేవలం ఒకటి, రెండు పంటలు తప్పితే మిగతా అన్ని పంటల కొనుగోళ్ల బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు వదిలేయడం వలన, రైతుల దగ్గర పంటలను మద్దతు ధరకు సేకరించే తెలంగాణ వంటి రాష్ట్ర ప్రభుత్వాలపై అధికంగా భారం పడుతుందన్నారు. మద్దతు ధర ప్రకటించిన ప్రతి పంటను అదే ధరకు కొనుగోలు చేసేలా కేంద్ర ప్రభుత్వాన్ని లేఖ ద్వారా కోరుతామన్నారు.

# మైనర్లతో అక్రమ మట్టి రవాణా

## సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో ఘటన

ఊరు చెరువు నుండి రెవెన్యూ మైనింగ్ ఇరిగేషన్ అనుమతులు లేకుండా మట్టిని తరలిస్తున్న వైనం
మైనర్లతో డ్రైవింగ్ చేయిస్తున్న మట్టి దళారులు.. పట్టించుకోని సంబంధిత అధికారులు
బాలలతో పనిచేసిన వారిపై చర్యలు తీసుకోవాలని బాలల హక్కుల సంఘల డిమాండ్



**మహా:** సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని గొండ్రియాల గ్రామంలో మట్టి దళారులు అక్రమ మట్టి తవ్వకాలు అడ్డుఅదుపు లేకుండా పోతుంది గ్రామంలోని ఉన్న చెరువులో మట్టిని రైతులు పొలంలోకి అని తరలిస్తూ గ్రామంలోని వాణిజ్య అవసరాలకు ట్రాక్టర్కు 7001000 రూపాయల వరకు వసూలు చేస్తూ అక్రమ మార్గాన డబ్బు సంపాదిస్తున్నారు రెవెన్యూ ఇరిగేషన్ మైనింగ్ అనుమతులు లేకుండానే అక్రమ తవ్వకాలు జరిపి పదుల సంఖ్యలో ట్రాక్టర్లను ద్వారా అక్రమ మట్టి రవాణా చేస్తున్నారు అధికారుల పర్యవేక్షణ లోపం వలన దళారులు అక్రమ రవాణాలకు శ్రీకారం చుడుతున్నారు మట్టి తరలింపును మైనర్లతో ట్రాక్టర్ను డ్రైవింగ్ చేయిస్తూ దళారులు సొమ్ము చేసుకుంటున్నారు. సంబంధిత అధికారుల మౌనం పట్ల మండలంలో పలు విమర్శలు దారితీస్తుంది అక్రమ మట్టి తరలిస్తున్న 14 సంవత్సరాలు నిండని బాలులపై శ్రమ చేయిస్తూ ప్రమాదకరమైన వాహనాలు నడపడానికి ప్రోత్సహించిన దళారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని బాలల హక్కులను కాపాడావలసిందిగా బాలల హక్కుల సంఘాలు పేర్కొన్నాయి. అక్రమ మట్టి రవాణా చేస్తూ ప్రభుత్వ ఖజానాకి గండి కొడుతున్న వారిపై కూడా చర్యలు తీసుకొని అక్రమ మట్టి రవాణాకు అడ్డుకట్ట వేయాలని మండలవాసులు కోరుతున్నారు

Z కేటగిరి

# సామాజిక తెలంగాణకు ఇరుసు విద్య!

> 'అణగారిన బతుకుల్లో వెలుగులు నింపేది విద్య' అనే అంబేద్కర్ సిద్ధాంతాన్ని రేవంత్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు. పదేళ్ల పాటు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని చక్కదిద్దే ప్రయత్నాలను వేగవంతం చేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో విద్యాశాఖకు 23,108 కోట్లు కేటాయించారు.



> ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సమయంలో మన ఊరు- మన బడి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు మురళి ఆకునూరి విశేషంగా కృషి చేశారు.ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక రూపు తీసుకురావటంతో కీలక పాత్ర పోషించారు.అయన కృషికి గుర్తింపునిచ్చి తెలంగాణ విద్యాకమిషన్ కు చైర్మన్ బాధ్యతలు అప్పగించడం కీలక పరిణామం.

> కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్టు విద్యారంగంలో ఈ పరిస్థితి నెల కొనడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానమైనది విద్యపై గత పాలకుల నిర్లక్ష్యం. టీచర్ల నియామకాన్ని బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఇక ఉపాధ్యాయుల ప్రమోషన్లు, బదిలీల సంగతి సరేసరి. డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈఓ వంటి పర్యవేక్షణాధికారుల పోస్టులను భర్తీ చేయలేదు. దీంతో బడులపై పర్యవేక్షణ కరువైంది. కేజీబీవీ,సర్వశిక్షా అభియాన్, అంగన్వాడీలలో పని చేస్తున్న ఉద్యోగులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పట్ల అవమానకరంగా వ్యవహరించింది.

> మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో శిథిలమైన ఐటిఐలను సీఎం రేవంత్ రెడ్డి ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నాటి బిఆర్ఎస్ పాలనలో కేజీ టు పీజీ నినాదం, నినాదంగానే మిగిలి పోయిందన్న విమర్శలున్నవి. ఉచిత విద్యాబోధన జర్మనీలో అమల్లో ఉన్నది. స్విట్జ ర్లాండ్ లోనూ,అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లోనూ ఉన్నత విద్యాసంస్థల్లో ఉచిత ప్రవేశం లభిస్తోంది. అన్ని వర్గాలకూ సమాన ప్రాథమిక విద్య అందినప్పడే అసమానతలకు చెక్ పెట్టడానికి వీలవుతుంది.



- ఎస్.కే.జకీర్, సీనియర్ జర్నలిస్ట్

'సామాజిక తెలంగాణ' సాఫల్యం కావటానికి విద్యారంగమే కీలకం.కేసీఆర్ హయాంలో ఈ రంగం పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందన్న విమర్శలున్నవి.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.10,000 కోట్లు కూడా ఖర్చు చేయలేదు.విద్య, వైద్య రంగాలలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విధానాలను రూపొందించింది. అందుకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు చేశారు.ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణంతో,ఇప్పటికే ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ,జనరల్ రెసిడెన్షియల్ పాఠశాలలు మూతపడే అవకాశాలు లేవు.వివిధ వర్గాలకు ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు కొనసాగుతాయి.వాటి కోసం శాశ్వత భవనాలు నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించింది.

'అణగారిన బతుకుల్లో వెలుగులు నింపేది విద్య' అనే అంబేద్కర్ సిద్ధాంతాన్ని రేవంత్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు. పదేళ్ల పాటు సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని చక్కదిద్దే ప్రయత్నాలను వేగవంతం చేశారు.గతంలో ఎన్నడూ లేని విధంగా బడ్జెట్లో విద్యాశాఖకు 23,108 కోట్లు కేటాయించారు. చాలా కాలంగా పెండింగులో ఉన్న ఉపాధ్యాయుల పదోన్నతులు,బదిలీలను ప్రభుత్వం చేపట్టింది.విద్యారంగాన్ని పునరుద్ధరించడానికి 2024 సెప్టెంబర్ 4న తెలంగాణ విద్యా కమిషన్ ను ఏర్పాటు చేసింది.దీనికి రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఆకునూరి మురళిని చైర్మన్ గా నియమించింది.

ఆంధ్రప్రదేశ్‌లో జగన్ మోహన్ రెడ్డి హయాంలో ప్రభుత్వ సలహాదారుగా ఉన్న సమయంలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంతో పాటు పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనకు మురళి ఆకునూరి విశేషంగా కృషి చేశారు.ప్రభుత్వ పాఠశాలలకు ఆధునిక రూపు తీసుకురావటంతో కీలక పాత్ర పోషించారు.అయన కృషికి గుర్తింపునిచ్చి విద్యా కమిషన్ కు చైర్మన్ బాధ్యతలు అప్పగించడం కీలక పరిణామం.కాగా అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే దాదాపు 59 వేల పైచిలుకు ఉద్యోగాలకు పోస్టింగ్ ఆర్డర్స్ ఇచ్చింది.అందులో టీచర్, లెక్చరర్ ఉద్యోగాలు కూడా ఉన్నాయి.మాజీ సీఎం కేసీఆర్ మీద బీఆర్ఎస్ ప్రభుత్వంపై మురళి తీవ్ర విమర్శలు చేశారు.కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలను ట్విట్టర్ వేదికగా ఆయన ఎండగట్టారు. కేసీఆర్ హయాంలోని పలువురు ఐఏఎస్‌లపై కూడా సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా సీఎంవో ప్రత్యేక కార్యదర్శిగా చేసిన స్మితా సబర్వాల్ మీద కీలక ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే, సీఎం రేవంత్ రెడ్డిని కలిసి అభినందనలు చెప్పారు.

రాష్ట్రప్రభుత్వం ఈ ఏడాది ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల కోసం రూ. 5,000 కోట్లు ఖర్చు చేయనుంది. ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ పాఠశాల విద్యను అందించాలన్న కార్యాచరణ ప్రణాళికను రేవంత్ ప్రభుత్వం అమలుచేస్తున్నది.ఈ ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు ఒక ఉమ్మడి క్రీడా మైదానం, డైనింగ్ హాల్, వినోదం కోసం ఓపెన్ ఆడిటోరియం,క్రికెట్ మైదానం, ఫుట్ బాల్ స్టేడియం ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. ''ఎస్సీ,ఎస్టీ, బీసీ,మైనారిటీ నేపథ్యాల నుండి పిల్లలను వేరు చేయడం వల్ల పాఠశాల స్థాయిలో వారి మనస్సులు విషపూరితం అవుతాయి.అందుకే ప్రభుత్వం కులం, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల విద్యార్థులు కలిసి చదువుకునే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తోంది''అని ముఖ్యమంత్రి రేవంత్ ఒక సందర్భంలో అన్నారు.''రాష్ట్రంలో అసమానతలు లేని సమాజాన్ని స్థాపించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది'' అని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఎదుర్కొన్న కష్టాలను మరెవరూ ఎదుర్కోకూడదనే ఉద్దేశ్యంతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నమూనాలను అభివృద్ధి చేసినట్టు దళిత నాయకుడు భట్టి అన్నారు.

కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని ₹7 లక్షల కోట్ల అప్పుల్లో ముంచేసింది.కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ₹18,000 కోట్లు కేటాయించింది. కానీ ₹8,500 కోట్లు మాత్రమే చెల్లించింది.రేవంత్ రెడ్డి ప్రభుత్వం 60 రోజుల్లోనే ₹21,000 కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేసింది. ఈ ప్రయోజనం 25.50 లక్షల మంది రైతులకు దక్కింది.రైతు భరోసా పథకం ద్వారా ఎకరానికి ₹6,000 నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేశారు.''బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యా రంగాన్ని నిర్లక్ష్యం చేసింది.రాష్ట్రంలోని 33 జిల్లాల్లో బీఆర్ఎస్ కార్యాలయాల నిర్మాణంపై కేసీఆర్ ప్రధానంగా దృష్టి సారించచారు'' అని యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు.

ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ రాష్ట్రంలోని విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తును అందించనున్నాయి. తెలంగాణలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంతో పాటు పేదలకు నాణ్యమైన విద్య, వైద్య రంగాల్లో సమూల మార్పులు తీసుకు రావడానికి సీఎం ప్రయత్నిస్తున్నారు.ప్రభుత్వం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యాల పిల్లలకు విద్యను దూరం చేసిందన్న విమర్శలున్నవి. కేసీఆర్ హయాంలో ప్రభుత్వం తెలంగాణలో దాదాపు 5,000 ప్రభుత్వ పాఠశాలలను మూసివేసింది.ఉద్యమ సమయంలో ప్రొఫెసర్లను వాడుకున్న కేసీఆర్ అధికారంలోకి వచ్చాక వారికి కనీసం అపాయింట్ మెంట్ కూడా ఇవ్వకుండా వారిని అవమానపరిచారు.నీళ్లు, నిధులు,నియామకాలు అనే నినాదం ప్రాతిపదికనే తెలంగాణ ఉద్యమం కొనసాగింది.

''కోట్లాది రూపాయలతో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటును ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? దొరలు పేదలకు విద్య,వైద్యం అందకుండా చేశారు.దొరలతో చేతులు కలిపిన వ్యక్తులు, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడానికి మా ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను విమర్శిస్తున్నారు.ఎస్సీలు,ఎస్టీలు,బీసీలు గొర్రెలు,మేకలను మేపుకుంటూ తమ జీవితాన్ని గడపాలా?'' అని గతంలో గురుకుల సొసైటీ కార్యదర్శిగా పనిచేసి,ప్రస్తుతం బిఆర్ఎస్ నాయకుడు,మాజీ ఐపీఎస్ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పై సీఎం రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

కర్ణుడి చావుకి సవాలక్ష కారణాలు అన్నట్టు విద్యారంగంలో ఈ పరిస్థితి నెల కొనడానికి అనేక కారణాలు ఉన్నాయి. అందులో ప్రధానమైనది విద్యపై గత పాలకుల నిర్లక్ష్యం.టీచర్ల నియామకాన్ని బీఆర్ఎస్ పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. ఇక ఉపాధ్యాయుల ప్రమోషన్లు,బదిలీల సంగతి సరేసరి. డీఈవో, డిప్యూటీ ఈవో, ఎంఈఓ వంటి పర్యవేక్షణాధికారుల పోస్టులను భర్తీ చేయలేదు. దీంతో బడులపై పర్యవేక్షణ కరువైంది. కేజీబీవీ,సర్వశిక్షా అభియాన్, అంగన్వాడీలలో పని చేస్తున్న ఉద్యోగులను గత ప్రభుత్వం పట్టించుకోలేదు. మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల పట్ల అవమానకరంగా వ్యవహరించింది. ప్రైవేట్ సంస్థలను ప్రోత్సహించే బదులు ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి తాము అంకితభావంతో పని చేస్తామని సీఎం ఒక సమావేశంలో తెలిపారు.ఎటువంటి ఒత్తిడి ఉన్నా,ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల విద్యను స్వాధీనం చేసుకోవడానికి తాను అనుమతించనని రేవంత్ తేల్చి చెప్పారు.10వ తరగతి తర్వాత సాంకేతిక విద్య కోసం అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ లను ఏర్పాటు చేస్తున్నారు."ఈ నేలలో దాగి ఉన్న ప్రతిభను కనుగొనేది ఉపాధ్యాయులే" ముఖ్యమంత్రి అన్నారు.

సింగపూర్ తదితర దేశాల్లోని విశ్వవిద్యాలయాల సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నత విద్య,నైపుణ్యాభివృద్ధిపై పలు చర్యలు చేపడుతున్నారు.యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ సాంకేతిక శిక్షణ,విదేశీ విద్యా నైపుణ్యం కోసం సింగపూర్ విశ్వవిద్యాలయాలు తెలంగాణతో సహకరించాయి.సాంకేతిక విద్యను మెరుగుపరచడానికి స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయంతో ఒక ఒప్పందం పురోగతిలో ఉంది.
.తెలంగాణలో విద్యా రంగంలో సంక్షోభం తలెత్తినందున,ప్రభుత్వం విద్యావ్యవస్థ పునరుద్ధరణ చర్యలు తీసుకుంటున్నది. గత ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని చూపిన దృష్ట్యా,ప్రస్తుత ప్రభుత్వం విద్యాభివృద్ధికి పెద్దగా నిధులను కేటాయించి,ఉద్యోగ నియామకాలు చేపడుతోంది.పదేండ్లకు పైగా పెండింగ్ లో ఉన్న గ్రూప్ 1 పరీక్షను విజయవంతంగా నిర్వహించిన క్రెడిట్ సీఎం రేవంత్ కు దక్కుతుంది.ఈ పరీక్ష ఫలితాలు వెల్లడయిన తర్వాత,నియామక పత్రాలు ఇచ్చే ప్రక్రియకు హైకోర్టు బ్రేకు వేసింది.కోర్టు కేసుల వెనుక బిఆర్ఎస్ ప్రమేయం ఉన్నట్టు నిరుద్యోగులంతా నమ్ముతున్నారు.

'వార్షిక విద్యాస్థితి నివేదిక 2021' ప్రకారం తెలంగాణలో ప్రస్తుతం ఎనిమిదో తరగతి చదువుతున్న దాదాపు సగం మంది విద్యార్థులు రెండో తరగతి పుస్తకాన్ని చదవడంలో విఫలం అవుతున్నారంటే ఎలాంటి నాణ్యమైన విద్య అందుతున్నదో అంచనా వేయవచ్చు. 2014లో కేవలం 27 శాతంగా ఉన్న ఈ పరిస్థితి 2024 నాటికి 50 శాతానికి పెరిగిందని ఒక విశ్లేషణ ఉన్నది. విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలు బిహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ వంటి రాష్ట్రాల కంటే తెలంగాణ దిగువ స్థానంలో ఉన్నట్టు ఆ నివేదిక తెలిపింది. జాతీయస్థాయిలో ప్రతి ఏడాది నిర్వహించే 'నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే'లోనూ తెలంగాణది ఇదే పరిస్థితి. 'పాఠశాలల పనితీరు గ్రేడింగ్ సూచిక'లో తెలంగాణ క్రింది నుంచి ఆరో స్థానంలో ఉన్నది.కేసీఆర్ హయాంలో విద్యారంగం ఎట్లా విధ్వంసం జరిగిందో ఈ సూచీ ద్వారా అర్థం చేసుకోవచ్చు.

ఉస్మానియా విశ్వవిద్యాలయంతో నాది ప్రత్యేక అనుబంధం. నేను ఎమ్మెల్యేగా గెలిచాక ఓ కార్యక్రమం కోసం యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీకి ఉస్మానియా యూనివర్సిటీ సహా కాకతీయ,తెలంగాణ, పాలమూరు,మహాత్మాగాంధీ వంటి యూనివర్సిటీలలోనూ పలు విభాగాల్లో అధ్యాపకుల నియామకాలు కేసీఆర్ హయాంలో చేపట్టలేదు.అసలు యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లను నియమించకుండా,ఐఏఎస్ అధికారులను ఇంచార్జి వైస్ చాన్సలర్లుగా నియమించిన విషయం తెలిసిందే.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ముందుగా ఆయా యూనివర్సిటీలకు వైస్ చాన్సలర్లను రేవంత్ రెడ్డి నియమించారు.అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబంధించిన మార్గదర్శకాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది.సెంట్రల్ యూనివర్సిటీల ప్రొఫెసర్లతో సమానంగా తెలంగాణ ప్రొఫెసర్ల రిటైర్మెంట్ వయస్సును 65 కు పెంచింది.యువతలో నైపుణ్యాలు పెంపొం దించాలనే ప్రణాళికతో రాష్ట్రంలో "స్కిల్ యూనివర్సిటీలను ఏర్పాటు చేయాలని సంకల్పించింది.నిరుద్యోగులకు స్వయం ఉపాధి కల్పనే లక్ష్యంగా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రారంభించింది.రాష్ట్రంలోని 119 నియోజకవర్గాలలో 'అడ్వాన్స్డ్ నాలెడ్జ్ సెంటర్ల'ను ఏర్పాటు చేయాలని సంకల్పించింది.''కాంగ్రెస్ పాలనలో ఒక యజ్ఞంలా కొనసాగుతున్న ఈ కార్యక్రమాల్లో విద్యావంతులు,మేధావులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,తల్లిదండ్రులు భాగస్వామ్యం కావాలి''.అని చొప్పదండి ఎమ్మెల్యే ఎం.సత్యం విజ్ఞప్తి చేశారు.

''సమాజానికి కార్పెంటర్లు,ఫిట్టర్లు,ఎలక్ట్రీషియన్లు ,మోటార్ మెకానిక్కులు,వెల్డర్లు మొదలైన వాళ్ళ అవసరం ఎక్కువగా ఉన్నది.విద్యార్థులు చదువుకున్న విద్యకు అదనంగా సాంకేతిక నైపుణ్యం కూడా అందించాలి'' అని వి.ఐ.లెనిన్ తన కలెక్టెడ్ వర్క్స్ లో ఎప్పుడో చెప్పారు.ఇప్పుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో శిథిలమైన ఐటిఐలను సీఎం రేవంత్ రెడ్డి ఆధునీకరించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. నాటి బిఆర్ఎస్ పాలనలో కేజీ టు పీజీ నినాదం,నినాదంగానే మిగిలిపోయిందన్న విమర్శలున్నవి.ఉచిత విద్యాబోధన జర్మనీలో అమల్లో ఉన్నది.స్విట్జర్లాండ్ లోనూ,అమెరికాలోని కొన్ని రాష్ట్రాల్లోనూ ఉన్నత విద్యాసంస్థల్లో ఉచిత ప్రవేశం లభిస్తోంది.అన్నివర్గాలకూ సమాన ప్రాథమిక విద్య అందినప్పుడే అసమానతలకు చెక్ పెట్టడానికి వీలవుతుంది.సర్వతోముఖాభివృద్ధి అనేది విద్యారంగంలో సంస్కరణలు,భారీ మార్పుల ద్వారానే సాధ్యమని పలువురు మేధావులు అంటున్నారు.''ఉత్పాదక రంగాలతో చదువును అత్యంత వేగంగా జోడించగలిగితే సమాజంలో మార్పు అంతే వేగంగా జరుగుతుంది'' అని కారల్ మార్క్స్ అన్నాడు.

''మా బలానికి వనరు ప్రజలే.ప్రజల విశ్వాసం పొందని విధానం ఏదైనా మంచిది కాదు.ప్రజల నుంచి నేర్చుకొని,తర్వాత విధానాలు రూపొందించుకోవాలి.మనం ఉపాధ్యాయులం కావాలంటే ముందుగా విద్యార్థులం కావాలి.ఏ ఒక్క ఉపాధ్యాయుడూ ప్రారంభంలోనే ఉపాధ్యాయుడు కాలేడు.ఉపాధ్యాయుడు కావాలంటే ప్రజల నుంచి నేర్చుకుంటూ వారి జ్ఞానాన్ని మనం పొందాలి. అందుకోసం కనీస ప్రాథమిక విద్యను అభ్యసించి ఉండాలి'' అని మావో అన్నాడు.బడిపిల్లలకు ఎలాంటి విద్య అవసరమో,ఎలాంటి విద్యను అందిస్తే వాళ్లకు నైపుణ్యం లభిస్తుందో సరిగ్గా అధ్యయనం చేసి అమలు చేయవలసి ఉన్నది.

''విద్యా కమిషన్ ప్రతి యేటా ఇచ్చే ఎడ్యుకేషన్ స్టాటిస్టిక్స్ ప్రకారం హైదరాబాద్,కరీంనగర్,మహబూబ్ నగర్,వరంగల్,నల్లగొండ వంటి జిల్లాల్లో ప్రయివేటు,కార్పొరేటు విద్యాసంస్థలు పుట్టగొడుగుల్లా వెలిశాయి.అవన్నీ అగ్రకుల విద్యావ్యాపారుల చేతుల్లోనే ఉన్నాయి.కార్పొరేట్ విద్యారంగాన్ని కోస్తాఆంధ్ర పెట్టుబడిదారుల్లోని ఒక వర్గం ప్రవేశపెట్టింది.తెలంగాణ అంతటా ఈ స్కూళ్ళు విస్తరించాయి. అందులో తెలంగాణ వ్యాపారులు కూడా చేరారు. విద్యారంగాన్ని ఒక క్రియాశీల,శాస్త్రీయ రంగంగా రూపొందించాలంటే,ప్రయివేటు రంగాన్ని కుదించి ,ప్రభుత్వ రంగాన్ని పెద్దఎత్తున అభివృద్ధి పరచాల్సి ఉంది'' అని ప్రసిద్ధ రచయిత,ప్రొఫెసర్ కంచె ఐలయ్య ఒక వ్యాసంలో చెప్పారు.

సామాజిక అసమానతల నిర్మూలనలో చదువు కీలక పాత్ర పోషిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా నమ్ముతున్నారు.అందుకే విద్యా శాఖ తన వద్దే ఉంచుకుంటానని ఆయన ప్రకటించారు. తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో పేద,మధ్యతరగతి వర్గాల ప్రజలు విద్య,వైద్యం కోసం అప్పుల పాలవుతున్న విషయాన్ని రేవంత్ అధ్యయనం చేసినట్టు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.ఈ రెండు రంగాలనూ పటిష్టం చేయకపోతే జరిగిన విధ్వంసం నుంచి రాష్ట్రం కోలుకునే అవకాశం లేదని పలు సందర్భాల్లో సీఎం అన్నారు.సూటిగా చెప్పాలంటే తెలంగాణలో విద్యా విప్లవం రావలసి ఉన్నట్టు సీఎం అభిప్రాయపడుతున్నారు.ఇందుకోసం బోధనా ప్రమాణాలను పాఠశాల విద్య నుంచే పెంచాలని ఆయన అనుకుంటున్నారు. ప్రజాప్రతినిధుల పిల్లలు,సంపన్నులు,ఉపాధ్యాయుల పిల్లలకు కూడా ఒకే విధమైన నాణ్యతా విద్యను అందించాలని రేవంత్ రెడ్డి సంకల్పించాలని కొందరు మేధావులు సూచిస్తున్నారు.ఆచరణలో ఇది కొంత కష్టతరమైనదే అయినా ప్రభుత్వం ఆ మేరకు విధాన నిర్ణయం తీసుకోవచ్చునన్నది వారి వాదన.ఉన్నత విద్య వ్యాపారీకరణను నియంత్రించడానికి కఠిన చర్యలు తీసుకోవలసి ఉందని కొందరు విద్యావేత్తలు అంటున్నారు.'బడిని బాగు చేస్తేనే అది రేపటి పెట్టుబడి'గా మారుతుందని మాజీ ఐఏఎస్ అధికారి డాక్టర్ జయప్రకాశ్ నారాయణ ఒక సందర్భంలో అభిప్రాయపడ్డారు.

తాము చేసింది ఎక్కువగా చెప్పుకోలేకపోయినందుకే ఓడిపోయామని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పలు సందర్భాల్లో వ్యాఖ్యానించారు.1.ఉద్యోగ నియమాకాల్లో సరైన ఫలితాలు సాధించలేకపోయామనా?2.నిరుద్యోగుల ఆశలు నెరవేర్చలేకపోయామనా ? 3.తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సక్రమంగా పనిచేయలేదనా? 4. పరీక్షల నోటిఫిషన్లను తరచూ వివిధ కారణాలతో రద్దు చేయవలసి వచ్చిందనా? 4. పరీక్ష పత్రాలు లీక్ అయ్యాయనా? 5. కోర్టు కేసుల వలన పరీక్షలు నిలిపివేయక తప్పలేదనా? 6.టీచర్ల బదిలీలు,ప్రమోషన్లు చేయలేకపోయామనా? 7. గ్రూప్ 1 పరీక్ష నిర్వహించలేకపోయామనా? 8. యూనివర్సిటీలలో ఖాళీలు భర్తీ చేయలేకపోయామనా? 9. యూనివర్సిటీల వైస్ చాన్సలర్లను నియమించలేకపోయామనా ? 10.ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేశామనా ?11.ఉన్నత విద్యారంగాన్ని దెబ్బతీశామనా? 12. ఉపాధ్యాయులు,ఉద్యోగులకు డీఏలు పెండింగులో పెట్టామనా?13.పాలమూరు జిల్లా ప్రాజెక్టులు నిర్లక్ష్యం చేసి ఉత్తర తెలంగాణ సాగునీటి పారుదలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చామనా?14. పెద్దఎత్తున అప్పులు తీసుకు వచ్చి ప్రజలకు పంచి పెట్టామనా? 15. ఇలా ఇబ్బడిముబ్బడిగా పంచినా,ప్రజలు ఓటు వేయకుండా తప్పు చేశారనా? 15. మిగతా రాజకీయపార్టీలను తుడిచిపెట్టేందుకు ఫిరాయింపులు ప్రోత్సాహించామనా? 16. కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితమయ్యామనా ?17. ప్రజల్ని గొర్రెలుగా చూశామనా ? 18. ఎమ్మెల్యేలు,ఇతర నాయకులకు అపాయింట్ మెంటు ఇవ్వలేకపోయామనా? 19. ప్రజలతో సంబంధాలు తెగిపోయాయనా ? 20. సొంత పార్టీ ఎమ్మెల్యేలు ఇసుక తదితర మైనింగ్ మాఫియాలుగా మారినా,వారికి సంపాదించుకునే మార్గాలు చూపామనా? 21. ఢిల్లీ పార్టీలను గడగడలాడించే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీని స్థాపించామనా ?

ఇందులో ఏమి చెప్పాలనుకున్నారు? ఏమి చెప్పుకోలేకపోయారు?తమ భూస్వామ్య పోకడలను,కుటుంబ పాలననూ ప్రజలు తిరస్కరించినట్టు కేటీఆర్,కేసీఆర్ ఇప్పటికీ ఒప్పుకోవడం లేదు.'ప్రజలే తప్పు చేశారు' అని ఒకసారి,'ప్రజలు మోసపోయారు' అని మరోసారి... ఇలా తాడూ బొంగరం లేని సమాధానాలతో,వాక్చాతుర్యంతో తమ 'అహంభావాన్ని' ప్రదర్శిస్తూనే ఉన్నారు.

రచనలకు ఆహ్వానం
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp-
74369 39999

# కన్నుల పండువగా..
# శ్రీలక్షినరసింహ స్వామి కల్యాణం

- స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
- వేలాదిగా తరలివచ్చిన భక్త జనులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జిల్లాలో పవిత్ర పుణ్యక్షేత్రాలలో ఒకటైన శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఇబ్రహీంపట్నంలో నెలకొంది. ఈ ఆలయంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి కల్యాణం ఆదివారం రాత్రి అంగరంగ వైభవంగా, కన్నుల పండువుగా జరిగింది. శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవానికి విచ్చేసిన, స్థానిక ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు స్వామివారికి సమర్పించి, ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు తీసుకొని, కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు.. అనంతరం కల్యాణ మండపంలో ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లను అధిష్టింపజేసి కల్యాణ ఘట్టాన్ని అరంభించారు. వేద పండితుల మంత్రోచ్చారణలు, వేద పారాయణాలు, మంగళవాయిద్యాల, కరతాళ ధ్వనుల మధ్య ముల్లోకాది దేవతలు చూస్తుండగా, ఆదివారం రాత్రి 9:30 నిమిషాలకు తుల లఘ్న సుముహూర్తమున నరసింహస్వామి, లక్ష్మీదేవి మెడలో మాంగళ్యధారణ చేశారు. ఆ సమయంలో ఆలయ ప్రాంగణం "నమో నారసింహ, జై నారసింహ, గోవిందా' నామస్మరణతో మార్మోగింది. శ్రీశ్రీశ్రీ లక్ష్మీనరసింహ స్వామి కల్యాణం, నరసింహ స్వామి భక్త బృందం ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన లక్ష్మీనరసింహస్వామి గుట్టపై స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. స్వామి అమ్మవార్ల కల్యాణ ఘట్టాన్ని తిలకించిన భక్తులు తమ జన్మ ధన్యమైందని భావిస్తూ అనందపరవశులైనారు. సమస్త దేవతలు, మహర్షులు, ప్రకృతిలోని ప్రాణకోటి మొత్తం ఈ



కల్యాణ వేడుకను తనివితీరా వీక్షించి పరవశించారని వేదపండితులు భక్తులకు ప్రస్తావించారు. స్వామివారి కరుణాకటాక్షములు సమస్త లోకాలకు సంతరిస్తాయని అర్చకులు వివరించారు. లక్ష్మీ నరసింహ స్వామి గుట్టపై, స్వామి వారి కళ్యాణం ఆలయ సన్నిధిలో నిర్వహించడంతో భక్తులు, స్థానికులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. దీంతో ఆలయ ప్రాంగణమంతా భక్తులతో సందడిగా మారింది. ఈ యొక్క కళ్యాణి కళ్యాణాన్ని వీక్షించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ... ఇబ్రహీంపట్నంలో నెలకొన్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎంతో పవిత్రమైందని, ప్రత్యేకమైనదని ఆయన కొనియాడారు. స్వామివారి కల్యాణం కన్నుల పండుగగా జరిగిందని, ఈ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు. సమస్త లోకాన్ని కాపాడుతూ, ప్రజల కష్టసుఖాలను తీరుస్తూ, స్వామివారి కటాక్షం మనందరిపై ఉంటుందని ఆయన తెలిపారు. నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర, దేశ ప్రజలందరూ సుభిక్షంగా సంతోషంగా ఉండాలని స్వామివారిని కోరానని అన్నారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఆలయానికి అన్ని విధాలుగా సహకరిస్తానని చెప్పారు. ఆలయానికి వచ్చే భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించేలా ఎండోమెంట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, మాజీ కౌన్సిలర్, బర్ల మంగ జగదీష్ దేవాలయ ఇఓ మురళి కృష్ణ, ఇబ్రహీంపట్నం సరసింహ స్వామి దేవాలయ కమిటీ, మాజీ డైరెక్టర్ తమ్మల కృష్ణ, సోప్పరి లక్ష్మణ్, జలమోని రవీందర్, తాళ్లపల్లి కృష్ణ, బొమ్మిడి శ్రీనివాస్ చారి, అరుణ్ పంతులు, నిఖిల్ పంతులు, నీలేష్ పంతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కారం!

- సోమవారం ప్రజావాణికి 46 ఫిర్యాదులు
- జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్
- ప్రజా సమస్యల సత్వర పరిష్కారం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి 46 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు అందజేసిన అర్జీలను జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో, ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ - 21, ఇతర శాఖలకు - 25, మొత్తంగా 46 దరఖస్తులు అందాయి. ప్రజావాణిలో అర్జీ పెట్టుకోవడానికి వచ్చిన ప్రజలు బారులు తీరారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహాశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం, మంత్రి, చైర్మన్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు



**వరంగల్ మహా ;** తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ బత్తిని సుదర్శన్ గౌడ్ తేది 7.5.2025 హైదరాబాద్ లో చైర్మన్ తో జరిపిన చర్చలు సందర్భంగా ఇచ్చిన హామీ ప్రకారం సోమవారం ఫలితాలు ప్రకటించడం హర్షణీయమని, ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, హెల్త్ మినిస్టర్ కు, చైర్మన్ కు సెంట్రల్ కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. గత నవంబర్ 30న రాత పరీక్ష వ్రాసి గత 6 నెలలుగా ఎదురు చూస్తున్న క్రమం లో ప్రిన్సిపల్ సెక్రటరీ, చైర్మన్ ను తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ పక్షాన కలిసి తొందరగా ఫలితాలు ప్రకటించాలని కోరగా 12 వ తేదీన తప్పకుండా ఫలితాలు ప్రకటిస్తామని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ముఖ్యమంత్రికి, హెల్త్ మినిస్టర్ కు, చైర్మన్ కు సెంట్రల్ కమిటీ పక్షాన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశం లో స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కంద కట్ల శరత్ బాబు, అడ్వైజర్ అహ్మద్ ఉల్లా ఖాన్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు వి. సుధాకర్ రెడ్డి, వరంగల్ జిల్లా సెక్రటరీ యం అవినాష్, రాష్ట్ర కమిటీ నాయకులు జహీర్, విజయ్ కుమార్, రాజు, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఉమ్మడి జిల్లా చదరంగం పోటీలు




**కరీంనగర్, మహా :** కరీంనగర్ లోని జ్యోతి నగర్ జీనియస్ చెస్ అకాడమీ లో నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఓపెన్ మరియు అండర్ 15 విభాగంలో నిర్వహించిన చదరంగం పోటీలకు విశేష స్పందన లభించింది. దాదాపు 100 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీనియర్ చార్టెడ్ అకౌంటెంట్ రమణ మూర్తి మాట్లాడుతూ చదరంగంతో మేధాశక్తి ఏకాగ్రత పెరుగుతుందన్నారు. జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య మాట్లాడుతూ చదరంగం క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసే అందుకే ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరిగిందని , పాల్గొన్న గెలుపొందిన క్రీడాకారులకు నగదు బహుమతితో పాటు మెమొంటోలు అందజేయడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో న్యూరో ఫిజిషియన్ డాక్టర్ వెంకట్ ,జీనియస్ చెస్ అకాడమీ డైరెక్టర్ కంకటి అనూప్ కుమార్, సృజన్ కుమార్, తాటిపల్లి సతీష్ బాబు, చీఫ్ ఆర్బిటర్ అరుణ్ ఆర్బిటర్స్ రేవిక్ ,నితిన్ ,ప్రభుచంద్ర వరుణ్ ,అభిరామ్ , శ్రీ నిజ ,స్వాతి చదరంగం క్రీడాకారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు

- 15న ముఖ్యమంత్రి పర్యటన
- 12 రోజులు కాశీ పీఠాధిపతులచే నది హారతి
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వెల్లడి



**కాటారం, మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఈనెల 15 నుండి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల కోసం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సోమవారం కాళేశ్వరం లో పుష్కర పనులు పరిశీలిస్తూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణాది రాష్ట్రాల లో ఏకైక త్రివేణి సంగమం, దేశంలో రెండో ప్రాంతం అయిన కాళేశ్వర క్షేత్రం అద్భుతమైన ఘట్టానికి వేదిక కాబోతోంది. సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహించే త్రివేణి సంగమం అయిన కాళేశ్వరంలో అంగరంగ వైభవంగా పుష్కరాలు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఈ నెల 15న అట్టహాసంగా ప్రారంభం కానున్న సరస్వతి నది పుష్కరాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే ఏర్పాట్లు పరిశీలించారు. ప్రతిరోజు కాశీ పీఠాధిపతిపతులచే నది హారతి కార్యక్రమాలు జరుగుతాయని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. ప్రతి రోజు ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ 15వ తేదీన రాష్ట్రముఖ్యమంత్రి సరస్వతి మాత విగ్రహం ఆవిష్కరించడంతో పాటు గోదావరి హారతి, త్రిలింగ క్షేత్రమైన శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారని తెలిపారు. ప్రపంచంలో యముడు, శివుడు లింగాకరంలో వెలిసిన ఏకైక క్షేత్రం త్రివేణి సంగమమైన కాళేశ్వరంలో సాక్షాత్కరిస్తుండడం ఈ ఆలయానికి ఉన్న మరో ప్రత్యేకతని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న ఈ సరస్వతి పుష్కరాలకు అత్యంత అరుదైన చరిత ఉందని తెలిపారు. కాళేశ్వరంలో సరస్వతి నది పుష్కర వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యవేక్షణలో అన్ని ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నట్లు తెలిపారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సకల సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి చేయించేందుకు ప్రత్యేక అధికారులను నియమించి పర్యవేక్షణ చేస్తున్నామని, అధికారులు కాళేశ్వరంలో ఉండి కేటాయించిన విధుల్లో నిమగ్నం కావాలని తెలిపారు. 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించుకుని జిల్లా అధికార యంత్రాంగం అంతా కూడా కాళేశ్వరంలో ఏర్పాట్లలో నిమగ్నం కావాలని సూచించారు. పుష్కరాలు నిర్వహించనున్న 12 రోజుల పాటు భక్తులకు సేవలు అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం అంతా అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు చేశామన్నారు. జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## వాక్ సమైక్య ఫౌండేషన్ సేవలు అభినందనీయం




**వరంగల్, మహా ;** వరంగల్ రైల్వేస్టేషన్ ఆవరణలో వన్నాల అరవింద్ కుమార్, సమైక్య ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర బిజెపి నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జలదానం (చలివేంద్రం) ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ భారతీయ జనతా పార్టీ రాష్ట్రకార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి జలదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు తీవ్రతరమైన వేళ మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకొని ప్రజల దాహాన్ని తీర్చడం కోసం డాక్టర్ వన్నాల వెంకటరమణ జలదాన శిబిరాన్ని ఏర్పాటు చేసి, ప్రజలకు చల్లని తాగునీరు అందించడం తోపాటు బాటసారులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు అందించడం జరిగింది. వాక్ సమైక్య ఫౌండేషన్ గత 18 సంవత్సరాలుగా జిల్లాలో పాలు సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ప్రజల మన్నలను పొందడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్, జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల దీన్ దయల్, మైదం సుదర్శన్, వెనిశెట్టి రోహిత్, తదితరులు పాల్గన్నారు.

## వరంగల్ డి ఎం అండ్ హెచ్ ఓ కు సమ్మె నోటీస్ అందజేసిన రామ రాజేష్ ఖన్నా



**వరంగల్ మహా ;** వరంగల్ డిఎం అండ్ హెచ్ఓ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు కు సోమవారం సమ్మె నోటీస్ ను అందజేసిన ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రామ రాజేష్ ఖన్నా. ఈ సందర్భంగా ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా మాట్లాడుతూ మే 20 న ఉదయం 10 గంటలకు ఇందిరా పార్క్ వద్ద ఏఐటియూసి ఆధ్వర్యంలో ఉద్యోగుల హక్కుల సాధన కై నిర్వహించే ఇందిరా పార్క్ మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు పిలుపునిచ్చారు. ఎన్. హెచ్ ఎంలో 78 క్యాడర్స్ లో పని చేస్తున్న 17541 ఉద్యోగులను ఉద్యోగ భద్రత కల్పించాలని, హెల్త్ కార్డు, హెల్త్ ఇన్సూరెన్స్, (అబ్బా) ఆధార్ బేస్డ్ అటెండెన్స్ రద్దు చేయాలని, నాలుగవ తరగతి సిబ్బందికి కనీస వేతనం 26,000/ ప్రకటించాలని, ఆయుష్ ఉద్యోగులను రెగ్యులరైజేషన్ చేయాలని (ఎమ్.హెచ్.ఎస్.ఆర్.బీ) మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్ రిక్రూట్మెంట్ బోర్డ్ ద్వారా ఎగ్జామ్స్ రాసిన అభ్యర్థుల మార్కులు అలాగే ప్రొవైజనల్ లిస్ట్ వెంటనే విడుదల చేయాలని, వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగులకు సంబంధించిన జాబ్స్ నోటిఫికేషన్ ప్రభుత్వ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పై సమస్యల పైన శాశ్వత పరిష్కారం కొరకు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరూ ఒక్కరోజు మహాధర్నా హైదరాబాద్ ఇందరా పార్క్ లో 20 మే 2025 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు తెలంగాణ రాష్ట్రం లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మోహన్ సింగ్ , వరంగల్ జిల్లా ఏఐటియుసి సహాయ కార్యాధర్శి తాల్లపెల్లి జాన్ పాల్ , ఏఐటియుసి వరంగల్ జిల్లా కార్యవర్గ సభ్యులు జన్ను రాజు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులను పరిశీలించిన కలెక్టర్



**వరంగల్ మహా ;** వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం దమన్నపేట, రామవరం గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ భూ సమస్యల పై అందిన దరఖాస్తులను, రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్క్లను పనితీరును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారిసందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు. కలెక్టర్ వెంట ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, తహసీల్దార్ విజయ్ సాగర్, పర్యవేక్షకులు రమేష్, రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవం



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** ఆమనగల్లు పట్టణంలోని కమ్యూనిటి హెల్త్ సెంటర్ లో సోమవారం వైద్యాధికారుల ఆధ్వర్యంలో అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. సి హెచ్ సి సూపరింటెండెంట్ డాక్టర్ నాగరాజు, డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మంజూలాదేవిల ఆధ్వర్యంలో మొట్టమొదటి సారిగా ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా వైద్య రంగంలో నర్సింగ్ సర్వీసెస్ కేటగిరిలో ఉత్తమ సేవలందించిన ఏఎన్ఎంలు, స్టాఫ్ నర్సులు, హెడ్ నర్సులకు, సి హెచ్ సి, పి హెచ్ సి నర్సింగ్ అధికారులకు డాక్టర్ నాగరాజు, డాక్టర్ మంజులాదేవి శాలువాలతో ఘనంగా సత్కరించి, ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సిబ్బంది యేసుమని, హెప్సిబా సునీత. రత్నజ్యోతి, గాయత్రి, అలివేలు , నాగేశ్వరి, వీణ, నీరజ, భారతమ్మ, తిరుపతి రెడ్డి చంద్రశేఖర్, రవి కుమార్, వేణు, శ్రీను, ఆశాలు ఇతర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్ కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా :** డిగ్రీ ఆన్లైన్ సర్వీసెస్ తెలంగాణ (దోస్త్) 202526 విద్యా సంవత్సరానికి డిగ్రీ కళాశాల ప్రథమ సంవత్సరంలో విద్యార్థులు చేరుటకు ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైందని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్. రాధిక తెలిపారు. ఇబ్రహీంపట్నం డిగ్రీ కళాశాల కోడ్ (12038) తో దోస్త్ ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకుని, మొదటి వెబ్ ఆప్షన్ గా ఇబ్రహీంపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాలని ఎంపిక చేసుకోవాలని కోరారు. ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా కొనసాగుతున్న ఈ కళాశాలలో బిఏ, బీకాం, బీఎస్సీ (లైఫ్ సైన్సెస్, డెయిరీ సైన్స్ మరియు క్రాప్ ప్రొడక్షన్), బిఎస్సి (ఫిజికల్ సైన్సెస్), లాంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. పిహెచ్. డి, నెట్, సెట్ మొదలైన అత్యున్నత విద్యార్హత కలిగిన అనుభవజ్ఞులైన అధ్యాపకుల చే బోధన జరుగుతోందని, ఎన్ఎస్ఎస్, కెరీర్ గైడెన్స్, పీజీ ఎంట్రన్స్ కోచింగ్ మొదలైన శిక్షణ తరగతులతో విద్యార్థులు తమ భావి జీవితానికి బంగారు బాటలు వేస్తున్న కళాశాలకు విద్యార్థులు మొదటి ఆప్షన్ ఇవ్వాలని కోరారు. ఈనెల 21 వరకు ఆన్లైన్లో రూ. 200 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకుని, ఆప్షన్లు ఈనెల 22 వరకు ఇచ్చేందుకు అవకాశం ఉందన్నారు. తొలిదశ సీట్ల కేటాయింపు 29న జరగనుండగా, సెల్ఫ్ రిపోర్టింగ్ మే 30 నుంచి జూన్ 9 వరకు చేసుకోవచ్చు అన్నారు. వివరాలకు చరవాణి నంబర్లు 8919996725, 9441705076, 938106920 లలో సంప్రదించాలని సూచించారు.

## విటాయిపల్లిలో హైమాస్ట్ లైట్లు ప్రారంభం

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తుందని, సోమవారం ఆమనగల్లు మున్సిపల్ పరిధిలోని విటాయిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నిధులతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను, కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళ్తున్నారని, పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ నాయక్, సురేశ్, పర్వతాలు, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, వెంకట్ రెడ్డి, రవీందర్ నాయక్, సుదాకర్ రెడ్డి, కృష్ణ, జంగయ్య, లక్ష్మారెడ్డి, దావీద్ పాల్గొన్నారు.





# ట్రై సిటీని సుందరంగా తీర్చిదిద్దండి

- బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే
- హన్మకొండ వరంగల్ నగరాల్లో శానిటేషన్ తనిఖీలు

**వరంగల్ మహా ;** త్రినగరాన్ని సుందరం గా తీర్చిదిద్దాలని బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే అన్నారు. మిస్ వరల్డ్ 2025 అందగత్తెల పర్యటన నేపథ్యం లో ముందస్తుగా హనమకొండ, వరంగల్ నగరాల్లో కమిషనర్ సోమవారం క్షేత్ర స్తాయిలో శానిటేషన్, హార్టికల్చర్ విభాగాల తనిఖీలు నిర్వహించి సమర్థవంతంగా చేపట్టుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ మిస్ వరల్డ్ 2025 పోటీలో పాల్గొంటున్న అందగత్తెల ఈ నెల 14న వరంగల్ హనమకొండ నగరాల్లో పర్యటన జరుగుతొందని ఇందుకోసం నగరాన్ని పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్దడం అత్యంత ప్రధానమని, ముఖ్యంగా సెంట్రల్ మీడియన్ లు ప్రధాన కూడళ్ల ను శుభ్రం గా ఉండేలా చూడడం తో పాటు నగరమంతటా సుందరీకరణ పనులపై దృష్టి సారించాలని వరంగల్ ను గ్లోబల్ స్థాయిలో పరిశుభ్రమైన, పచ్చదనంతోపరిడవిల్లేలాసుందరీమణులకుస్వాగతం పలికేలా తీర్చిదిద్దాలని కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి, ఎం.హెచ్.ఓ డాక్టర్ రాజేష్, సానిటరీ ఇన్స్పెక్టర్ సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బంధాలను తెంపుతున్న బంధన్ హాస్పిటల్

- మృత్యు ఘంటికలు మోగుతున్న పట్టించుకోని వైద్యాధికారులు
- బంధన్ హాస్పిటల్ మృత్యు ఒడిగా మారిందని బాధితుల ఆరోపణలు




**హన్మకొండ, మహా ;** ఇటీవల ప్రైవేట్ హాస్పిటల్స్ రోగులపాలిట యమపాశంలా తయారయ్యాయి. ప్రాణాలు పోయాల్సిన కొంత మంది డాక్టర్లు వైద్యం పేరుతో రోగుల ప్రాణాలు బలి కొంటున్నారని అనేక సందర్భాల లో బాధితులు బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గ్రేటర్ వరంగల్ నగరం హన్మకొండలోని బంధన్ హాస్పిటల్ రోగుల మృత్యు ఒడిగా మారిందని బాధితులు ఆరోపిస్తున్నారు. అర్హత, అనుభవం లేని వైద్యుల ట్రీట్ మెంట్ చేయడం వల్లే నిండు ప్రాణం కోల్పోయామని బాధితులు వెల్లడిస్తున్నారు. ప్రమాదం నుంచి మనుషులను కాపాడి పునర్జన్మిచ్చే దేవుళ్లుగా వైద్యులను ఆరాధిస్తామని.. కానీ, సదరు ప్రైవేటు హాస్పిటల్స్ డాక్టర్ల తీరుతో వైద్య వ్యవస్థకు అపఖ్యాతి ఏర్పడుతోంది. గతంలో అపెండిక్స్ ఆపరేషన్‌లో సర్జరీ, పోస్ట్ ఆఫ్ కేర్‌లో నిర్లక్ష్యం వహించి.. ఓ జర్నలిస్టును జీవితపు చరమాంకం వరకు తీసుకెళ్లారు. నెలల పాటు సదరు పాత్రికేయుడు మంచానికి పరిమితమై ఇప్పటికీ బంధన్ వైద్యుల నిర్లక్ష్యం వల్ల అనారోగ్యంతో నెట్టుకొస్తూ న్యాయపోరాటం చేస్తూనే ఉన్నాడు. సదరు హాస్పిటల్‌పై ఉన్నతాధికారులు జిల్లా, రాష్ట్రస్థాయిలో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదు. తాజాగా హనుమకొండ లోని బంధన్ ఆస్పత్రిలో ఓ వ్యక్తి ప్రాణం కోల్పోవడంతో నగరంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

**అనుభవం లేకున్నా వైద్యం**

బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తమ తండ్రి మహేందర్‌రావు మృతి చెందినట్టు మృతుడి కూతురులు ఆరోపించారు. సోమవారం హాస్పిటల్ ఎదుట తమకు న్యాయం చేయాలని ధర్నా చేపట్టారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. మృతుడి కుటుంబీకుల వివరాల ప్రకారం.. వరంగల్ నగరంలోని రంగశాయిపేట ప్రాంతానికి చెందిన మహేందర్‌రావు అనే వ్యక్తి ఆదివారం కడుపు నొప్పితో.. హన్మకొండలోని బంధన్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. అక్కడ పలు రకాల పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. సోమవారం ఉదయం మహేందర్‌రావు మృతి చెందారని ఆస్పత్రి వారు తెలపడంతో కుటుంబీకులు ఆందోళన చేపట్టారు.

**నిపుణులు లేకున్నా హంగు ఆర్భాటాలతో ట్రీట్‌మెంట్**

తన తండ్రికి బంధన్ హాస్పిటల్‌లో బీఏఎంఎస్, ఫామ్ డీ డాక్టర్లు వైద్యం చేయడం వల్లే తన తండ్రి మృత్యు ఒడిలోకి వెళ్లాడని కుటుంబీకులు ఆరోపించారు. నిపుణులైన అర్హత కలిగిన డాక్టర్లు లేకుండా ట్రీట్ మెంట్ ఎలా చేశారని ప్రశ్నించగా, కేసు కాంప్లికేట్ అయిందని అయినా వైద్యం సరిగ్గానే చేశామని వైద్యులు పేర్కొన్నారని వెల్లడించారు. తమ తప్పును కప్పిపుచ్చుకోవడానికి బంధన్ హాస్పిటల్ యాజమాన్యం మృతుడి కుటుంబ సభ్యులు పెద్ద దిక్కు కోల్పోయి ఉన్న ముగ్గురు కూతురులతో చర్చలు చేసినట్టు తెలుస్తోంది. ఇందుకు పలువురు మధ్యవర్తిత్వం చేసి మృతుడి కుటుంబ సభ్యులకు తూతూ మంత్రంగా నష్టపరిహారం చెల్లించినట్టు సమాచారం.

**గతంలో 'బంధన్' పై ఫిర్యాదులు**

గతంలో బంధన్ హాస్పిటల్ లో వైద్యం వికటించిన వారు వైద్యాధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ చర్యలు తీసుకోవడం లేదు. సంబంధిత అధికారులు గత కంప్లయింట్స్ ఆధారంగా చర్యలు తీసుకొని ఉండుంటే మరో ప్రాణం పోయేది కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలని కోరుతున్నారు. కాసులకు కక్కుర్తిపడి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్న బంధన్ హాస్పిటల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలతో పాటు ప్రజల సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. తమది ప్రజా ప్రభుత్వం అని పేర్కొంటున్న ప్రస్తుత కాంగ్రెస్ సర్కారులో ప్రజల ప్రాణాలపై నిర్లక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ.. రూ. వేలు, లక్షల్లో ఫీజులు వసూలు చేస్తూ.. రోగుల ప్రాణాలను మాత్రం గాలిలో దీపంలానే చూస్తూ.. కనీసంగా స్పందించని 'బంధన్' ఆస్పత్రిపైన చర్యలు తీసుకోవాలని బాధితులు, నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు. 'బంధన్' వెనక ఎవరి అండదండలున్నా పట్టించుకోకుండా సర్కారు మానవతాకోణంలో స్పందించాలని, ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హాస్పిటల్‌పై తగు చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తున్నారు.

**విచారణ చేపట్టిన జిల్లా వైద్యాధికారులు**

వ్యక్తి మృతి చెందిన సంఘటన పై ప్రచార మాధ్యమాల్లో చెక్కర్లు కొడుతుండటం బంధన్ హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యం వల్లే తమ తండ్రి మృతి చెందాడని కుటుంబ సభ్యులు ధర్నా చేయడంతో విషయం తెలుసుకున్న హనుమకొండ జిల్లా వైద్యాధికారి బృందం హాస్పిటల్ కి వెళ్లి విచారణ చేపట్టింది. ఇప్పటికైనా బంధన్ హాస్పిటల్ పై చర్యలు ఉంటాయా లేదా అని వేచి చూడాల్సిందే.!

# నేడే పాలిటెక్నిక్ ఎంట్రన్స్ పరీక్ష

- ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్



**వరంగల్ మహా ;** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలలో 3 సంవత్సరాల ఇంజనీరింగ్, నాన్ఇంజనీరింగ్ డిప్లొమా కోర్సులతో పాటుగా, వ్యవసాయ డిప్లొమా, వెటర్నరీ డిప్లొమా ప్రవేశం కోసం జరిగే పాలీసెట్ 2025ను మే 13వ తేదీ (మంగళవారం) రోజున ఉ. 11.00 గం. నుండి మ. 1.30 గం. వరకు నిర్వహించనున్నట్లు ,ఇందు కోసం సకల ఏర్పాట్లు పూర్తి చేసినట్లు వరంగల్ జిల్లా కోఆర్డినేటర్, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1,06,000 మంది అభ్యర్థులు హాజరవుతున్న ఈ పరీక్షకు వరంగల్ నగరంలోని 12 కేంద్రాలనుండి 6424 మంది విద్యార్థులు హాజరవుతున్నారని తెలిపారు. విద్యార్థులను పరీక్ష కేంద్రంలోకి ఒక గంట ముందుగానే, ఉదయం 10.00 గంటలకే, అనుమతిస్తారు. కావున విద్యార్థులు ఉదయం 10.00 గంటలకే పరీక్ష హాలులోకి చేరుకొని OMR షీట్లోని రెండు వైపుల లోని వివరాలు పూర్తి చేసి సంతకం చేయవలసి ఉంటుందన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తమ వెంట HB/2B బ్లాక్ పెన్సిల్, ఎరేసర్, బ్లూ లేదా బ్లాక్ బాల్ పెన్ తప్పక తీసుకొని రావలన్నారు. పరీక్ష ప్రారంభమైన ఉ.. 11.00 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా అభ్యర్థిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడరని తెలిపారు. హాల్ టికెట్ పై ఫోటో లేకపోతే ఒక పాస్పోర్ట్ సైజు ఫోటో తోపాటు ఐడీ ప్రూఫ్ (ఆధార్ కార్డు) తప్పనిసరిగా తీసుకురావాలని పరీక్ష కేంద్రంలో సెల్ ఫోన్లు ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించబడవు. అలాగే ఇంజనీరింగ్ డిప్లొమా చేయాలనుకునే వారు గణితం 60 మార్కులు, భౌతిక శాస్త్రం 30 మార్కులు, రసాయన శాస్త్రం 30 మార్కులు కోసం పరీక్ష రాయవలసి ఉంటుంది. వ్యవసాయ, వెటర్నరీ డిప్లొమా చేయాలనుకునే వారు అదనంగా జీవశాస్త్రం 30 మార్కులు పరీక్ష రాయవలసి ఉంటుందని ఆయన అన్నారు.

# నిర్లక్ష్యపు శిశువులకు అండగా 'ఊయల'

- కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మహా:** అప్పుడే పుట్టిన శిశువును వద్దనుకునే వారు నిర్లక్ష్యంగా రోడ్లపై, కొత్త కుప్పల్లో వదిలి వేయవద్దని, శిశువుల సంరక్షణ ఏర్పాటుచేసిన ఊయల (క్రెడిల్ బేబీ రిసెప్షన్ సెంటర్)లో వదిలి వెళ్లాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్) లో, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో మహిళా, శిశు, సంక్షేమ శాఖ, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిశువుల స్వీకరణ కేంద్రం ను కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. అప్పుడే పుట్టిన శిశువులను వద్దనుకునేవారు ఊయలను సద్వినియోగం చేసుకోవచ్చని సూచించారు. శిశువులకు అనారోగ్య సమస్యలు ఉన్నా వైద్యం అందించి శిశుగృహకు తరలించి పెంచి పెద్ద చేస్తారని అన్నారు. ఈ ఊయల వద్ద ఎలాంటి సీసీ కెమెరాల పర్యవేక్షణ ఉండదని, ఊయలలో వేసిన వారిపై నిఘా, విచారణ వంటివి ఉండవని తెలిపారు. వివరాలు వెల్లడించినప్పటికీ అవి గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. నేరుగా శిశువును అప్పగించాలనుకునేవారు 9490881098 నెంబర్ కు సమాచారం ఇవ్వవచ్చని, వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. బస్టాండ్ లో రైల్వే స్టేషన్ల లోనూ ఊయల ప్రారంభిస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, డిఎంహెచ్వో వెంకటరమణ, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరారెడ్డి, ఆర్ఎంఓ నవీన, డీసీపీఓ పర్వీన్, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కోఆర్డినేటర్ సంపత్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఊయలను డీఎంహెచ్వో వెంకటరమణ, డీడబ్ల్యుఓ సరస్వతి ప్రారంభించారు.

# ప్రజల ఓట్లతో గెలిచారు.. ప్రజలను మరిచారు



**రాజేంద్రనగర్, మహా,** రాజేంద్రనగర్ నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్ చార్జ్ కార్తిక్ రెడ్డి ఆదేశాల మేరకు డివిజన్ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ ఆధ్వర్యంలో మైలర్ దేవ్ పల్లి లో పలు సమస్యల తో ఇబ్బంది పడుతున్న ప్రజలను అడిగి తెలుసుకున్నారు. హనుమాన్ దేవాలయం వీధిలోఎక్కడ చూసినా అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పొంగి మురికి నీరు రోడ్లపై ఏరులై పారుతుంది జల మండలి అధికారులు చూసి చూడనట్టుగా సమస్యలను గాలికి వదిలేస్తున్నారు. ఎండలతో బోర్లు ఎండిపోయాయి. నీటి కటకట ఉన్న జలమండలి అధికారులు పట్టించుకోవడం లేదు. నీటి కోసం ప్రజలు అలమటిస్తున్న పట్టించుకునే పరిస్థితి లేదు. మైలార్ దో పల్లి డివిజన్లో ప్రజలకు కనీసం ట్యాంకర్ల ద్వారా మంచి నిరు అందించాలన్న ఆలోచన అధికారులకు రాలేదు. మంచినీటి కోసం అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడు కరువయ్యారు. ఓట్లు వేసిన ప్రజలు ఇబ్బంది పడుతున్న కూత వేటు దూరంలో ఉన్న ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచిన రెండుసార్లు కార్పోరేటర్ గా భారీ మెజారిటీగా అందించిన ప్రజలను రాజకీయ ప్రజా ప్రతినిధులు గాలుకు వదిలేశారు. అక్కడే నివసిస్తున్న నాయకులు మాత్రం పట్టించుకోని దాఖలు లేవు రెక్క ఆడితేగాని డొక్కా ఆడని నిరుపేదలు ఎక్కువగా నివసించే మై లార్ దేవ్ పల్లి డివిజన్ ని ఇప్పటికైనా పట్టించుకోని ప్రజల తాగునీటి సమస్యను పరిష్కరించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎన్ రాము యాదవ్, రఘు, మై సి రెడ్డి, రాజేష్ యాదవ్, అరుణ్ ముదిరాజ్, చిరంజీవి, కొంపల్లి జగదీష్, రాజు, రాజు భగవాన్ దాస్, రాజు, ప్రవీణ్ ,వెంకటరమణ, అశోక్ కుమార్, సందీప్, భాస్కర్ ,సునీల్, సరికొండ దుర్గేష్, భూదేవి, సరిత, అరుణారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా గోవిందాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం



**వరంగల్ మహా ;** వైశాఖ శుద్ధ పూర్ణిమ సందర్భంగా సోమవారం గోవిందాద్రి గిరి ప్రదక్షిణ కార్యక్రమం అంగరంగ వైభవంగా, ఆలయ కమిటీ చైర్మన్ మడిపల్లి సంజీవరావు ఆధ్వర్యంలో స్థానిక కార్పొరేట్ చింతకుల అనిల్, సునీల్ కుమార్, జారతి రమేష్, జారతి శ్రీనివాస్, శ్రీనివాస్, రంజిత్ కుమార్, సాయి, తోట పూర్ణ చందర్, అనువంశిక అర్చక స్వాములు, 500 వందల మంది భక్తులతో, మహిళ మణుల మంగళ హారతుల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి పూర్ణిమ రోజు జరుగుతుందని ఈ గిరి ప్రదక్షిణ చేసిన వారికి, ఆయురారోగ్యాలు, అఖండ సంపద, వివాహం, సంతాన భాగ్యము కలుగుతుందని భక్తుల విశ్వాసమని వారు తెలిపారు.

# అమర జవానులకు ఘన నివాళి



**రాజేంద్రనగర్, మహా,** పాకిస్తాన్ ఉగ్రమూకలతో యుద్ధం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన భారత అమర జవానులకు (టిడబ్ల్యుజేఎఫ్) తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శంషాబాద్ పట్టణ కేంద్రంలో సోమవారం జర్నలిస్టులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి అమర జవానుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ జిల్లా ప్రధాన కార్యదర్శి మైల. సైదులు నేషనల్ కౌన్సిల్ మెంబర్ బి. దేవేందర్ టిడబ్ల్యుజేఎఫ్ సీనియర్ నాయకులు సూర్య దినపత్రిక స్టాఫ్ రిపోర్టర్ గణేష్ మాట్లాడుతూ ఉగ్రవాదాన్ని టెర్రరిజాన్ని పూర్తిగా భారత ప్రభుత్వం తుదిముట్టించాలి దానికి భారత ప్రభుత్వానికి జవానులకు జర్నలిస్టులుగా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. దేశంలో శాంతిని నెలకొల్పే విధంగా ఉండాలని ఉగ్రవాదాన్ని టెర్రరిజాన్ని పూర్తిస్థాయిలో నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ నాయకులు సుదర్శన్ ఎం శ్రీనివాస్, ఎ.గోపాల్, ఇ. బిక్షపతి, శ్రీనివాస్, కె. యాదయ్య పి. నర్సింహ, యాదగిరి, నర్సింహ, పి. మాధవచారి, రాజు, , ఇ. ప్రభాకర్, కె. ప్రవీణ్, ఆర్. జ్ఞానేశ్వర్, కిట్టు ప్రసాద్, విజయ్, సుధీర్ పాల్గొన్నారు .

# మత్తులో యువకుల వీరంగం




**రాజేంద్రనగర్, మహా ;** శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని సిద్దాంతి లో మద్యం మత్తులో బైక్ ని కటింగ్ లు కొడుతూ రోడ్డుపై యువకుల వీరంగం. గిరి అనే వ్యక్తి కుటుంబ సమేతంగా ఫంక్షన్కు వెళ్తుంటే కారు ముందు వచ్చి కారు ఆపి రాళ్లతో గిరిపై గుద్దిన యువకులు. పోలీసులకు సమాచారం అందించడంతో రంగంలోకి దిగిన పోలీసులు ఒకరు పరారు కాగా ఇద్దరు యువకులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. గిరి అనే వ్యక్తికి స్వల్ప గాయాలు. ఆసుపత్రికి తరలించారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి



**హన్మకొండ మహా ;** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య పాల్గొని వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ప్రజలు అందించిన వినతులను కలెక్టర్ స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అధికారులను ప్రజలు అందించిన వినతులను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వినతులను అందించేందుకు వచ్చిన ప్రజలు కలెక్టర్ కు విన్నవించగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలియజేశారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 95 వినతులను ప్రజలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి కలెక్టర్లు వై వి గణేష్, మేన శ్రీను, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఉత్తమ శ్రేణి సాధించిన విద్యార్థిని విద్యార్థులకు సన్మానం



**వరంగల్, మహా ;** వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో టెన్త్, ఇంటర్ ఫలితాల్లో 95% మెరిట్ సాధించిన ఆర్యవైశ్య పిల్లలందరికీ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశార. ఈ సన్మాన కార్యక్రమానికి ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు అంతా పెద్ద ఎత్తున పాల్గొని వారి వారి పిల్లలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు దుబ్బా శ్రీనివాస్ మాట్లాడుతూ ఆర్యవైశ్య కుటుంబంలో ఉండబడే పిల్లలంతా వాళ్ళ నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అదేవిధంగా వాళ్ళ స్కిల్స్ భవిష్యత్తులో పెంచుకునేందుకు ఉపయోగపడే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గత నాలుగు సంవత్సరాల నుండి ఆర్యవైశ్య మహాసభ మిత్రబృందం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున 10 ఇంటర్ డిగ్రీ సివిల్స్ ఎంబిబిఎస్ లో మెరిట్ సాధించిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరికీ పిల్లలకు సన్మానం చేయడం అనేది జరుగుతుందని ఇందులో భాగంగా సోమవారం సన్మాన కార్యక్రమం చేపటం భవిష్యత్తులో వీరు ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పని వారికి వారి పిల్లలకు తల్లి దండ్రులు ప్రోత్సహించాలని ప్రతి మెరిట్ సాధించిన పిల్లలు ఐఏఎస్ ఐపీఎస్ లు ఉన్నత స్థాయికి వెళ్లాలని వారి తల్లిదండ్రులను నిరంతరం గుర్తుంచుకోవాలని మన సంస్కృతి సాంప్రదాయాలను ముందుకు తీసుకుపోవాలని సూచించారు. రాష్ట్ర కార్యదర్శి వంగవీటి అశోక్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఉపయోగపడే విధంగా పిల్లలు తమ స్కిల్స్ ను పెంచుకోవాలని ఇలాంటి సన్మానాలతో ఎంకరేజ్ ఉంటుందని దీని స్ఫూర్తి తో ఇంకా ముందుకెళ్లాలని ఆర్యవైశ్య మహాసభ నుంచి పిలుపునిచ్చారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న గణేష్ జ్యువెలరీ అధినేత బజ్జూరి పూర్ణచందర్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ మెరిట్ సాధించిన పిల్లలందరికీ 1116 రూపాయలు ప్రకటించడం తోపాటు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గార్లపాటి నాగేంద్రబాబు, కోశాధికారి గంధే శ్రీనివాస్ గుప్తా, శివనగర్ సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణమూర్తి, మహిళా విభాగం అధ్యక్షురాలు సొల్లేటి కళావతి, యూత్ విభాగం అధ్యక్షుడు యాద రవికుమార్, సేవాధల్ అధ్యక్షుడు రఘు, శ్రీరామ్, శ్రీనివాస్, అల్లాడి వీరభద్రయ్య, శ్రీరామ్ రవీందర్ పల్లా పరమేశ్వర్ యూత్ నాయకులు సాయి ప్రోగ్రాం కన్వీనర్స్ తాటి పెల్లి ప్రవీణ్, శ్రీనివాస్ మహిళా విభాగం నాయకురాలు తాటి పెల్లి రాజమణి సుప్రియ సంపూర్ణ ధనలక్ష్మి వనజ అనుష రజిత. మిత్తింటి సురేందర్ శివ లతోపాటు విద్యార్థి విద్యార్థినీ లతో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సాఫ్ట్వేర్ ఉద్యోగి అమద్ జైన్ ఆత్మహత్య

**రాజేంద్రనగర్, మహ,** నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం. ఢిల్లీకి చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి అమద్ జైన్ 32 అంతస్తు పై నుండి దుకి బలవన్మరణానికి పాల్పడ్డడు మృతుడు ఢిల్లీకి చెందిన అమద్ జైన్ గా గుర్తించిన పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్న నార్సింగి పోలీసులు.

# ఉప్పరగూడ సొసైటీలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం మండలంలో, వ్యవసాయ శాఖ అధికారిని ఎం విద్యాదరి ఆధ్వర్యంలో పిఎసిఎస్ ఉప్పరిగూడ సొసైటీ చైర్మన్ ఏదుల్ల పాండురంగ రెడ్డి సమక్షంలో నిర్వహించారు. వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ కిరణ్ బాబు మాట్లాడుతూ... రైతులకు పంట సాగులో మెళకువలు, భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం గురించి రైతులకు తెలిపారు. విత్తనాలు, పురుగుమందులు ఖరీదు చేసినప్పుడు డీలర్ వద్దనుండి రసీదు పొందాలని సూచించారు. కాండం తొలుచు పురుగు ఉధృతి తగ్గించడానికి, వేసవిలో లోతు దిక్కులు చిరుపొట్ట దశలో పిచికారి తప్పనిసరి అని అన్నారు. గుళికల మందులు గొల రాకముందు మాత్రమే పని చేస్తాయని, కూలి ఖర్చు తగ్గించడానికి నేరుగా వెదజల్లే డ్రం సీడర్ పద్ధతులు ఉన్నాయని తెలిపారు. పంట మార్పిడి, తక్కువ నీటితో కూరగాయలు సాగు ఇతర ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి, రైతులు అధిక దిగుబడులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వై శ్రావణ్ కుమార్, పిఎసిఎస్ సీఈవో గణేష్, రైతులు పాల్గొన్నారు.

# సైన్యానికి మద్దతుగా సంఘీభావ ర్యాలీ

**కరీంనగర్, మహా:** దేశ ప్రజల రక్షణకు పాకిస్తాన్ తో యుద్ధం చేస్తున్న భారత సైన్యానికి (సాయుధ దళాలు) మద్దతుగా సోమవారం జిల్లా కేంద్రంలో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. టీఎన్జీవో, టీజీవో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీని కలెక్టరేట్ వద్ద కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. ఈ ర్యాలీ కలెక్టరేట్ నుంచి ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా అమరవీరుల స్తూపం వద్దకు చేరింది. ర్యాలీలో వివిధ శాఖల అధికారులు, ఎన్ సీ సీ కేడేట్లు, నగరపాలిక కార్మికులు, ప్రభుత్వ డ్రైవర్ల సంఘం సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. జాతీయ జెండాలను పట్టుకొని ర్యాలీ కొనసాగిస్తూ.. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. యుద్ధంలో వీరమరణం పొందిన జవాను మురళి నాయక్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, టీజీవో జిల్లా అధ్యక్షుడు కాళీచరణ్, పోలీసు, ఎక్సైజ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సీపీ ని కలసిన నూతన ఏసీపీ లు



**హన్మకొండ మహా ;** కాజీపేట, నర్సంపేట డివిజన్ల కు నూతన ఏసీపీ లుగా బాధ్యతలు చేపట్టిన ప్రశాంత్ రెడ్డి రవీందర్ రెడ్డి సోమవారం వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. నీతి, నిజాయితీలతో విధులు నిర్వహిస్తూ ప్రజలకు సేవాలందిస్తూ, పోలీస్ శాఖకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నూతన ఏసిపి లకు సూచించారు.

ABN తెలుగు
మహా పత్రిక
07
మంగళవారం, హైదరాబాద్ | 13-05-2025 | వ్యాపార వార్తలు | BUSINESS NEWS | WWW.MAHAADAILY.COM



# అప్పుల్లో టాప్ రాష్ట్రం ఇదే..

దేశంలోని రాష్ట్రాల్లో ఏటికేడు అప్పులు పెరుగుతున్నాయి. కొన్ని రాష్ట్రాలు భవిష్యత్తులో తమకు ఉపయోగపడేలా స్థానికంగా మౌలిక సదుపాయాల కల్పనకు అప్పులను వాడుతున్నాయి. ఇంకొన్ని రాష్ట్రాలు వేతనాలు, పెన్షన్లు, ప్రభుత్వ పథకాలు వంటి వాటికోసం వీటిని వినియోగిస్తున్నాయి. 2025 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ రుణాల్లో తమిళనాడు మొదటి స్థానంలో ఉందని ఇటీవల ఆర్‌బీఐ నివేదిక తెలిపింది. ఏప్రిల్‌ఫిబ్రవరి మధ్య మొత్తం తమిళనాడు రుణాలు రూ.1.01 లక్షల కోట్లకు చేరుకున్నాయి. బలమైన ఆర్థిక వ్యూహం, వృద్ధి ఆధారిత పెట్టుబడుల పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తూ తమిళనాడు రాష్ట్రం పెట్టుబడులను సమీకరిస్తుందని కొందరు అభిప్రాయపడుతున్నారు. గత కొన్నేళ్లుగా అప్పుల్లో తమిళనాడు నిలకడగా ముందంజలో ఉంది. సంవత్సరాలవారీగా అప్పుల వివరాలు ఇలా ఉన్నాయి.

2021 ఆర్థిక సంవత్సరంలో రూ.87,977 కోట్లు
2022, 2023 ఆర్థిక సంవత్సరాల్లో రూ.87,000 కోట్లు
2024 ఆర్థిక సంవత్సరంలో రూ.1.13 లక్షల కోట్లు
2025 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ 2024 నుంచి 2025 ఫిబ్రవరి వరకు రూ.1.01 లక్షల కోట్లు

తమిళనాడు తర్వాత 2025 ఆర్థిక సంవత్సరంలో మహారాష్ట్ర రూ.99,000 కోట్ల అప్పుతో రెండో స్థానంలో నిలిచింది. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

## అప్పులకు వెనుక కారణాలు

**2025 ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 2026 ఆర్థిక సంవత్సరానికి మూలధన వ్యయంలో 22% పెరుగుదలను రాష్ట్రం బడ్జెట్లో ప్రతిపాదించింది. ఇది మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఆర్థిక వృద్ధికి బలమైన నిబద్ధతను సూచిస్తుంది. 15వ ఆర్థిక సంఘం నిర్దేశించిన 28.7% లోపు దాని డెట్-జీఎస్‌డీపీ నిష్పత్తి 26.43%గా ఉంది. ఇది ఆర్థిక స్థిరత్వం, సుస్థిరతను నిర్ధారిస్తుంది. 2026 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో తమిళనాడు రూ.20,000 కోట్ల రుణాలు తీసుకోవాలని యోచిస్తోంది. దాంతో మొత్తం రుణాలు రూ.1.62 లక్షల కోట్లకు చేరుకుంటాయని భావిస్తున్నారు. ఇది రాష్ట్రం దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను బలోపేతం చేస్తుందని చెబుతున్నారు.**

# అమ్మో.. అపార్ట్‌మెంట్!!

వాడినా, వాడకున్నా అమినిటీస్ చార్జీలు కట్టాల్సిందే..
అపార్ట్‌మెంట్లలో 20–25 శాతం వరకు వసతుల బాదుడు
స్క్వాష్ కోర్ట్, క్లబ్‌హౌస్, టేబుల్ టెన్నిస్.. అన్నింటికీ వసూళ్లే..
ఓపెన్ ప్లాట్‌లోనూ.. వసతులు కల్పిస్తామని మాయమాటలు
వీకెండ్ రిసార్ట్, క్లబ్‌హౌస్ సభ్యత్వం అంటూ రూ.లక్షల్లో చార్జీలు
ఓసీ రాకముందు వసూలు చేయవద్దనే నిబంధనలు
నివాసితులకు భారంగా మారిన క్లబ్‌హౌస్‌ల నిర్వహణ



**వీళ్లిద్దరే కాదు గృహ కొనుగోలుదారుల అందరిపైనా వసతుల భారం పడుతుంది. సామాన్యుడి సొంతింటి కలకు నిర్మాణ వ్యయం, స్థలాల ధరలు ఎంత భారం అవుతున్నాయో.. అదే స్థాయిలో వసతుల చార్జీలు భారంగా మారిపోయాయి. క్లబ్‌హౌస్, పార్కింగ్, సెలబ్రిటీ జిమ్, స్విమ్మింగ్ పూల్, స్క్వాష్ కోర్ట్, టేబుల్ టెన్నిస్, క్రికెట్ పిచ్, బ్యాడ్మింటన్ కోర్ట్, ఇండోర్ గేమ్స్, చిల్డ్రన్ పార్క్, జాగింగ్ అండ్ వాకింగ్ ట్రాక్స్, యోగా, మెడిటేషన్ హాల్, గెస్ట్ రూమ్స్, 7 స్టార్ రెస్టారెంట్.. ఇలా బోలెడన్నీ వసతులను ప్రకటిస్తున్నారు. అన్నింటికీ రూ. లక్షల్లోనే చార్జీలను వసూలు చేస్తున్నారు. రెరా నిబంధనల ప్రకారం అపార్ట్‌మెంట్ ధరలోనే వసతుల చార్జీలు కలిపి ఉండాలి. కానీ, నిర్మాణ సంస్థలు వేర్వేరుగా వసూలు చేస్తున్నాయి. ఎలక్ట్రిక్ చార్జింగ్ పాయింట్స్, గ్రీనరీ, పైప్‌డ్ గ్యాస్, విద్యుత్, తాగునీరు ఇలా కనీస మౌలిక వసతులకు రూ.లక్షలలో వసూలు చేస్తున్నారు. రెండేళ్ల పాటు క్లబ్‌హౌస్ నిర్వహణ బాధ్యత నిర్మాణ సంస్థదేనని ప్రకటిస్తూనే.. మరోవైపు సభ్యత్వ రుసుము రూ.2–3 లక్షల వరకూ బాదుతున్నారు.**

### ఓసీ రాకముందే వసూళ్లు..

ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ (ఓసీ) రాకముందు వసతుల ఏర్పాటు, నిర్వహణకు చార్జీలు వసూలు చేయకూడదనేది నిబంధన. కానీ, నిర్మాణ సంస్థలు పట్టించుకోవటం లేదు. పోనీ, ఆయా ప్రభుత్వ విభాగాలైనే నియంత్రిస్తున్నాయా అంటే పట్టించుకునే నాథుడే లేడు. మౌలిక వసతులను కల్పించిన తర్వాతే మున్సిపల్ విభాగం ఓసీని విడుదల చేయాల్సి ఉంటుంది. స్విమ్మింగ్ పూల్, జిమ్, ఇండోర్ గేమ్స్, జాగింగ్, వాకింగ్ ట్రాక్స్.. అంటూ కొనుగోలుదారుడికి ఇచ్చిన హామీ ప్రకారం అన్ని రకాల వసతులను కల్పించాడా లేదా అని పర్యవేక్షించే వారే కరువయ్యారు. కానీ, భౌతికంగా ఆయా వసతులను డెవలపర్ కల్పించాడా లేదా అని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించే వారే లేరు. ఒక్కసారి ఓసీ రిలీజ్ అయ్యాక ఇక ఆ అపార్ట్‌మెంట్‌కు డెవలపర్‌కు సంబంధం ఉండదు.

### వెంచర్లలో రిసార్ట్ అని వసూళ్లు..

ఓపెన్ ప్లాట్లు చేసే బిల్డర్లు కూడా మీము ఏం తక్కువ తిన్నామా అన్నట్లు అపార్ట్‌మెంట్లలో కల్పించే వసతులను వెంచర్లలో కూడా కల్పిస్తామని మాయమాటలు చెబుతున్నారు. మున్సిపల్ నిబంధనల ప్రకారం వెంచర్లలో రహదారులు, భూగర్భ మురుగునీటి వ్యవస్థ, విద్యుత్ వ్యవస్థ వంటివి కల్పించాల్సిన బాధ్యత డెవలపర్లదే.. కానీ, బిల్డర్లు వీటికి కూడా వసతుల ఏర్పాటు పేరిట చార్జీలు వసూలు చేస్తున్నారు. వీకెండ్ రిసార్ట్, ఫార్మింగ్, గోల్ఫ్ కోర్స్, క్లబ్‌హౌస్ సభ్యత్వం అని రూ.లక్షల్లో వసూలు చేస్తున్నారు. శామీర్‌పేట, షాద్‌నగర్, తుక్కుగూడ, యాదాద్రి, చేవెళ్ల, శ్రీశైలం జాతీయ రహదారి వంటి పలు ప్రాంతాల్లోని వెంచర్లలో ఆధునిక వసతులు కల్పిస్తున్నామని తెగ ప్రచారం చేస్తూ కొనుగోలుదారులను ఆకర్షిస్తున్నారు.

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో ఓ నిర్మాణ సంస్థ అపార్ట్‌మెంట్ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తుంది. ఇందులో ధర చదరపు అడుగు (చ.అ.) రూ.9 వేలకు విక్రయిస్తుంది. 2,050 చ.అ.అపార్ట్‌మెంట్‌కు రూ.1,84,50,000 అవుతుంది. ఇక, ఈ అపార్ట్‌మెంట్‌లో వసతుల చార్జీలు కింది పట్టికలో చూద్దాం!

అపార్ట్‌మెంట్‌కు రూ.1,84,50,000 అయితే, వసతులకు చెల్లించాల్సింది రూ.2,92,22,468. వసతులు, అపార్ట్‌మెంట్ ధర రెండూ కలిపితే రూ.2,13,72,468 అయ్యిందన్నమాట.

### ఇలా చేస్తే బెటర్..

- వసతుల కల్పనకు అయ్యే వ్యయాన్ని కొనుగోలుదారుల నుంచి వసూలు చేయడం సరైంది కాదు. నిర్మాణ సంస్థలు కల్పించే వసతులతో సగానికి పైగా అమినిటీస్ నివాసితులు వినియోగించరు. పైగా ప్రతినెలా నిర్వహణ ఖర్చులు చెల్లించాల్సి ఉంటుంది. దీంతో గేటెడ్ కమ్యూనిటీల్లోని నివాసితులకు అపార్ట్‌మెంట్ కొనుగోలు భారంగా మారుతుంది. నిర్మాణం పూర్తయ్యాక ఎలాంటి చార్జీలు వసూలు చేయకుండా రెండేళ్ల పాటు వసతుల నిర్వహణ నిర్మాణ సంస్థే చేయాలి.
- ప్రాజెక్ట్‌లో విక్రయాలు పూర్తయ్యాక డెవలపర్ కమ్యూనిటీని హౌసింగ్ సొసైటీకి అప్పగిస్తారు. అక్కడి నుంచి అందులోని వసతులను నివాసితులే నిర్వహించుకోవాల్సి ఉంటుంది. మొదట్లో బాగానే ఉన్నా రోజులు గడుస్తున్న కొద్దీ ఆయా వసతుల నిర్వహణ పట్టించుకునే వారే ఉండరు. స్విమ్మింగ్ పూల్ ఎండిపోతుంది. నిర్వహణ లేక జిమ్, ఇతర వసతులు మూలనపడిపోతాయి.
- అపార్ట్‌మెంట్ నిర్వహణ ఖర్చులు చ.అ.ల చొప్పున కాకుండా నివాసితుందరికీ ఒకటే విధంగా ఉండాలి. పెద్ద సైజు గృహాలకు ఎక్కువ రహదారి, డ్రైనేజీ ఎక్కువ నీళ్లు, ఎక్కువ కాంతి వాడుకోలేరు కదా. అందుకే ఎన్ని ఫ్లాట్ల సంఖ్యను బట్టి చార్జీలను విభజించాలి.
- హౌసింగ్ సొసైటీల్లోని క్లబ్‌హౌస్‌లను థర్డ్ పార్టీకి అప్పగించాలి. రెస్టారెంట్, సూపర్‌మార్కెట్, మెడికల్ వంటి ఇతరత్రా వాటికి అప్పగించాలి. ఆ అద్దెతో కమ్యూనిటీలో ఇతరత్రా ఖర్చులను వినియోగించుకోవచ్చు.
- ఒకటే ఏరియాలో ఉండే 3-4 ప్రాజెక్ట్‌లకు ఒకటే క్లబ్‌హౌస్ కట్టుకోవటం ఉత్తమం. దీంతో నిర్మాణ సంస్థకు ఖర్చు ఆదా అవటంతో పాటు నివాసితులకు నిర్వహణ భారం కాదు.



## దేశం-విదేశం NATIONAL-INTERNATIONAL



# రాజ్యాంగమే అత్యున్నతం

## సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.ఆర్.గవాయ్



**న్యూఢిల్లీ:**
దేశంలో అన్నింటి కంటే అత్యున్నతం పార్లమెంట్ లేదా న్యాయ వ్యవస్థ కాదని.. రాజ్యాంగమే అత్యున్నతమని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ తేల్చిచెప్పారు. పదవీ విరమణ పొందిన తర్వాత ఇతర పదవులు చేపట్టాలన్న ఉద్దేశం తనకు లేదని అన్నారు. జస్టిస్ గవాయ్ ఈ నెల 14న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా బాధ్యతలు చేపట్టబోతున్నారు. తొలి బౌద్ధ మతస్తుడైన సీజేఐగా ఆయన రికార్డుకెక్కబోతున్నారు. ఈ నేపథ్యంలో జస్టిస్ గవాయ్ ఆదివారం తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. పహల్గాం ఉగ్రవాద దాడి గురించి తెలిసి తాము దిగ్భ్రాంతికి గురయ్యారని చెప్పారు. ఈ దాడిలో మృతిచెందిన వారికి సుప్రీంకోర్టు తరపున నివాళులర్పించామమని, ముష్కరుల దుశ్చర్యను ఖండించామని అన్నారు. దేశం మొత్తం ఆందోళన, సంక్షోభంలో ఉన్న సమయంలో తాము మౌనంగా ఉండలేమని పేర్కొన్నారు. దేశంలో తాము కూడా భాగమేనని వ్యాఖ్యానించారు. ఎవరు అత్యున్నతం అనేదానిపై రాజకీయ నేతలు లేవనెత్తుతున్న ప్రశ్నలపై జస్టిస్ గవాయ్ స్పందించారు. రాజ్యాంగమే అత్యున్నతం అని కేశవానంద భారతి కేసులో 13 మంది సభ్యుల సుప్రీంకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పిందని గుర్తుచేశారు. తనకు ఎలాంటి రాజకీయ ఆకాంక్షలు లేవని, రిటైర్‌మెంట్ తర్వాత గవర్నర్ వంటి పదవులు తీసుకోనని స్పష్టంచేశారు. న్యాయమూర్తులు రాజకీయ నాయకులను, ఇతర రంగాల ప్రముఖులను కలిసి మాట్లాడ డంలో తప్పేమీ లేదని అభిప్రాయపడ్డారు. ఇతరులను కలవకపోతే ప్రజల సమస్యలు, కొత్త విషయాలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. భారత్-పాకిస్తాన్ మధ్య దాడులు ఆగిపోవడం మంచి పరిణామం అని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వల్ల ఆ రెండు దేశాలకు నష్టమే తప్ప ప్రయోజనం చేకూరలేదని అభిప్రాయపడ్డారు. సుప్రీంకోర్టులో 33 మంది న్యాయమూర్తులు ఉండగా, వీరిలో ఇప్పటి దాకా 21 మంది తమ ఆస్తుల వివరాలు ప్రకటించారని జస్టిస్ గవాయ్ తెలిపారు. మిగిలినవారు కూడా త్వరలో ఆస్తుల వివరాలు వెల్లడిస్తారని స్పష్టంచేశారు. ఆస్తుల సమాచారం బహిర్గతం చేసే సంప్రదాయాన్ని హైకోర్టు న్యాయమూర్తులు కూడా పాటిస్తే బాగుంటుందని సూచించారు. సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో న్యాయమూర్తులను నియమించే విషయంలో కొలీజియం చేసిన కొన్ని సిఫార్సులకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలకపోవడంపై మాట్లాడేందుకు జస్టిస్ గవాయ్ నిరాకరించారు. న్యాయ వ్యవస్థలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల ప్రాతినిధ్యం తగినంతగా ఎందుకు లేదని ప్రశ్నించగా... రాజ్యాంగబద్ధమైన పదవుల్లో నియామకాలకు రిజర్వేషన్లు లేవని బదులిచ్చారు.



# భారత రక్షణశాఖకు ఇళయరాజా విరాళం

ప్రఖ్యాత సంగీత దర్శకుడు, ఎంపీ ఇళయరాజా భారత రక్షణశాఖకు తన ఒక్క రోజు పారితోషకాన్ని విరాళంగా ప్రకటించారు. దీని గురించి ఆయన తన ఎక్స్ మీడియాలో పేర్కొంటూ పహల్గామ్‌లో మన దేశ పర్యాటకులపై ఉగ్రమూక దాడిచేసిందని, మన దేశ సైనికులు దీనికి తప్పక ప్రతీకారం తీర్చుకోవాలన్నారు. వారి ధైర్య సాహసాలు అభినందనీయం అని తెలిపారు. మన సైనికులు ఆత్మస్థైర్యంతో వారిని మట్టు పెడతారనే నమ్మకంతో,మన దేశ రక్షణ శాఖకు దేశ పౌరుడిగా, ఎంపీగా తన ఒక్క రోజు పారితోషికాన్ని విరాళంగా ప్రకటిస్తున్నట్లు ఇళయరాజా పేర్కొన్నారు. కాగా పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత భారత్ - పాక్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రం కావడంతో దేశం మొత్తం హై అలెర్ట్ ప్రకటించడం, తర్వాత కాల్పుల విరమణ ఒప్పందం కుదరడంతో ఇరుదేశాల సరిహద్దుల్లో శాంతి నెలకొనడం తెలిసిందే.

### యుద్ధమంటే బాలీవుడ్ సినిమా

# అనుకుంటున్నారా?..

## ఆర్మీ మాజీ చీఫ్ సీరియస్



**ఢిల్లీ:** భారత్, పాకిస్తాన్ మధ్య నెలకొన్న ప్రస్తుత పరిస్థితులపై ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై పెదవి విరుస్తున్న వారికి నరవణే కౌంటర్ ఇచ్చారు. యుద్ధం అంటే బాలీవుడ్ సినిమా కాదు.. యుద్ధం వల్ల సరిహద్దు గ్రామాల ప్రజల పరిస్థితి ఏంటో ఎవరికైనా తెలుసా? అని ప్రశ్నించారు.
ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ మనోజ్ నరవణే తాజాగా మాట్లాడుతూ.. 'భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందంపై అందరూ మాట్లాడుతున్నారు. అసలు యుద్ధం అంటే ఏం తెలుసా?. యుద్ధమంటే బాలీవుడ్ సినిమా అనుకుంటున్నారా?. యుద్ధం అంత రొమాంటిక్‌గా ఉండదు. యుద్ధానికి వెళ్లడానికి నేను సిద్ధమే అయినా దౌత్యాన్ని తొలి అవకాశంగా చూస్తాను. యుద్ధం అనేది మనం ఎంచుకునే చివరి అవకాశంగా ఉండాలి. అందుకే ప్రధాని మోదీ ఇది యుద్ధాల శకం కాదని చెప్పారు. తెలివితక్కువ వాళ్ల వల్ల బలవంతంగా యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా.. దాన్ని నివారించేందుకే మనం మొగ్గు చూపాలి.

ఇప్పుడు చాలామంది పూర్తిస్థాయి యుద్ధానికి ఎందుకు వెళ్లడం లేదని ప్రశ్నిస్తున్నారు. సైన్యంలో పనిచేసిన వ్యక్తిగా.. చర్చలతోనే సమస్య పరిష్కారం కావాలని కోరుకుంటాను. యుద్ధం వల్ల సరిహద్దు గ్రామాల ప్రజల పరిస్థితి ఘోరంగా ఉంటుంది. చిన్నపిల్లలు సైతం బిక్కుబిక్కుమంటూ రాత్రి పూట ఆశ్రయ కేంద్రాలకు పరిగెత్తాల్సి పరిస్థితులు ఉంటాయి. ఇవేవీ మిగతా వారికి తెలియదు. ఇలాంటి పరిస్థితుల్లో పిల్లలు తమ తల్లిదండ్రులను కోల్పోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. కొన్నిసార్లు దాడుల కారణంగా పిల్లలు సైతం తీవ్రంగా గాయపడతారు. యుద్ధం ప్రభావం ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. దీర్ఘకాలిక ఆర్థిక భారం మోయాల్సి వస్తుంది. యుద్ధమంటే ఖరీదైన వ్యాపారం' అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. అంతకుముందు ఆపరేషన్ సిందూర్‌పై మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. ఆపరేషన్ సిందూర్ సినిమా అప్పుడే అయిపోలేదు.. ఇంకా ఉంది అంటూ ఆయన ట్వీట్ చేశారు. దీంతో, ఆయన కామెంట్స్‌పై తీవ్రమైన చర్చ జరిగింది. మరోవైపు.. భారత్, పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరగడంతో భిన్న వ్యాఖ్యలు వినిపించాయి. ఈ ఒప్పందానికి భారత్ ఎందుకు ఒప్పుకుందని అటు ప్రతిపక్షాలు, సోషల్ మీడియాలో కొందరు ప్రశ్నించారు. ఇప్పటి వరకు రెండు దేశాల మధ్య జరిగిన యుద్ధం కారణంగా భారత్‌కు జరిగిన లాభమేంటి? అని కామెంట్స్ చేశారు.

# విమాన ప్రయాణీకులకు శుభవార్త

**ఢిల్లీ:** దేశంలోని 32 విమానాశ్రయాల మూసివేత అంశంపై భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (AAI) కీలక ప్రకటన చేసింది. కొన్ని రోజులుగా మూసివేసిన 32 విమానాశ్రయాలను నేడు తిరిగి తెరిచినట్టు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు విమాన యాన కార్యకలాపాలను పునరుద్ధరిస్తూ సంబంధిత అధికారులు నోటీస్ టు ఎయిర్‌మెన్ (NOTAM) జారీ చేశారు. భారత్, పాక్ మధ్య నెలకొన్న సరిహద్దు ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలోని 32 విమానాశ్రయాలను అధికారులు తాత్కాలికంగా మూసివేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం రెండు దేశాల మధ్య ప్రశాంత వాతావరణం నెలకొనడంతో కొన్ని రోజుల పాటు నిలిచిపోయిన విమాన సేవలు తిరిగి సాధారణ స్థితికి చేరుకున్నాయి. విమానాశ్రయాల్లో విమాన సేవలు అందుబాటులోకి వచ్చినట్టు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతానికి ఈ 32 విమానాశ్రయాల నుంచి పౌర విమాన సేవలు యథావిధిగా కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ఇక, విమానాశ్రయాల పునఃప్రారంభంతో ప్రయాణికులు, విమాన యాన సంస్థలు ఊపిరి పీల్చుకున్నాయి. నిలిచిపోయిన సర్వీసులు ఒక్కొక్కటిగా ప్రారంభమవుతుండటంతో ప్రయాణాలకు ఊరట లభించింది. నోటామ్ జారీ చేయడం ద్వారా విమానాల రాకపోకలకు సంబంధించిన సాంకేతిక సమాచారాన్ని పైలట్లకు, ఇతర సిబ్బందికి అధికారికంగా తెలియజేశారు. దీంతో విమానయాన కార్యకలాపాలు సురక్షితంగా, సజావుగా సాగేందుకు మార్గం సుగమమైంది.









# ప్రదీప్ రంగనాథన్ కొత్త సినిమా..

## విడుదలపై నయనతార ప్రకటన




ప్రదీప్ రంగనాథన్, కృతిశెట్టి( Krithi Shetty) జంటగా నటిస్తున్న చిత్రం 'ఎల్ఐకే' (లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ) విడుదలపై ప్రకటన వచ్చేసింది. లవ్ టుడే, డ్రాగన్ చిత్రాలతో వరుస హిట్లు అందుకున్న ప్రదీప రంగనాథన్ ఇప్పుడు హ్యాట్రిక్ విజయంపై కన్నేశాడు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని చిత్ర నిర్మాత నయనతార (Nayanthara) ప్రకటించింది. విఘ్నేష్ శివన్( Vignesh Shivan) ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. అనిరుధ్ దీనికి స్వరాలు అందిస్తున్నారు. భారీ బడ్జెట్ తో టైమ్ ట్రావెల్ నేపథ్యంలో 'ఎల్ఐకే' చిత్రం తెరకెక్కింది. సెప్టెంబర్ 18న ఈ మూవీని విడుదల చేయనున్నట్లు నయనతార అధికారికంగా ప్రకటించింది. తమిళ్ తో పాటు, తెలుగు, కన్నడ, మలయాలంలో తెరకెక్కుతున్నట్లు తెలిపారు. ప్రేమ కోసం మొబైల్ గాడ్జెట్ ను ఉపయోగించి 2035 వరకు టైమ్ ట్రావెల్ చేసే వ్యక్తి పాత్రలో ప్రదీప్ రంగనాథన్ కనిపించనున్నారు. ఇందులో ఎస్‌జే సూర్య కీలకపాత్రలో నటిస్తున్నారు. సినిమా బడ్జెట్ భారీగా ఉండటంతో ఐదుగురు కలిసి ఈ ప్రాజెక్ట్‌ను నిర్మిస్తున్నారు. వారిలో నయనతార ఒకరు కావడం విశేషం. జీవితానికి ఇన్సూరెన్స్ ఉంటుందని అందరికీ తెలుసు. కానీ, ప్రేమకి ఉండే ఇన్సూరెన్స్ గురించి ఈ చిత్రంలో తెలుసుకుంటారని గతంలో దర్శకుడు తెలిపాడు. భవిష్యత్తు నేపథ్యంలో రాసుకున్న కథ కాబట్టి ఖర్చుతో పాటు సమయం కూడా ఎక్కువే పడిందని ఆయన అన్నాడు.


# మూడు రోజుల్లో సింగిల్ కలెక్షన్స్

## మీ వద్దకే హీరో హీరోయిన్లు

టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద 'సింగిల్' సినిమా దుమ్మురేపుతుంది. శుక్రవారం (మే 9) ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ మూడురోజుల్లోనే రూ. 16.30 కోట్ల కలెక్షన్స్ రాబట్టినట్లు మేకర్స్ ప్రకటించారు. ఈమేరకు తాజాగా ఒక పోస్టర్‌ను వారు విడుదల చేశారు. ఇందులో శ్రీవిష్ణు (Sree Vishnu)తో కేతిక శర్మ, ఇవానా నటించారు. ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ చిత్రంగా దర్శకుడు కార్తీక్ రాజు తెరకెక్కించారు. అల్లు అరవింద్ సమర్పణలో విద్య కొప్పి నీడి, భాను ప్రతాప్, రియాజ్ చౌదరి సంయుక్తంగా నిర్మించారు. సింగిల్ సినిమాలో శ్రీవిష్ణు, వెన్నెల కిశోర్ కామెడీ టైమింగ్‌కు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. సినిమా విడుదలరోజే పాజిటివ్ టాక్ తెచ్చుకున్న సింగిల్ చిత్రం.. ఊహించినదానికంటే భారీ కలెక్షన్స్ సాధిస్తుంది. శ్రీవిష్ణు కెరీర్‌లో మరో భారీ హిట్‌గా ఈ చిత్రం నిలిచింది. దీంతో ఈ చిత్ర యూనిట్ హైదరాబాద్‌లోని పలు థియేర్స్‌కు వెళ్లి ప్రేక్షకులతో కలిసి సందడి చేస్తున్నారు. సింగిల్ సినిమా జైత్రయాత్రలో భాగంగా చిత్ర యూనిట్ సభ్యులు శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా మీ ఊరి థియేటర్స్‌కే నేటి నుంచి వచ్చేస్తున్నారు. మే 12న సాయంత్రం 6గంటలకు వైజాగ్‌లోని మెలోడీ థియేటర్, మే 13న ఉదయం 11గంటలకు రాజమండ్రి అప్సర, మధ్యాహ్నం 2గంటలకు ఏలూరులోని ఎస్‌వీసీ, సాయంత్రం 6గంటలకు విజయవాడలోని రాజ్ యువరాజ్ థియేటర్స్‌కు వారు రానున్నారు. మే 14న ఉదయం 11గంటలకు గుంటూరు మైత్రీ, మధ్యాహ్నం 2గంటలకు నరసరావుపేట గీతా మల్టీప్లెక్స్‌లో చిత్ర యూనిట్ సందడి చేయనుంది.

### ట్విన్స్‌కి జన్మనిచ్చిన ప్రముఖ నటి.. తండ్రి మస్క్?

హాలీవుడ్ ప్రముఖ నటి అంబర్ హెర్డ్.. తాను కవలలకు జన్మనిచ్చినట్లు ప్రకటించింది. మదర్స్ డే సందర్భంగా ఆదివారం (మే 11) ఈ మేరకు ఇన్ స్టాలో పోస్ట్ పెట్టింది. ఇక్కడివరకు బాగానే ఉంది కానీ ఇప్పుడు ఈ పిల్లలకు తండ్రి ఎవరు అనే ప్రశ్న ఈమెకు ఎదురవుతోంది. సోషల్ మీడియాలో దీని గురించి మాట్లాడుకుంటున్నారు. ఎందుకంటే అంబర్ హెర్డ్.. 2015లో 'పైరేట్స్ ఆఫ్ కరీబియన్' ఫేమ్ నటుడు జానీ డెప్ ని పెళ్లి చేసుకుంది. అయితే వీళ్ల బంధం పట్టుమని రెండేళ్లు కూడా నిలబడలేదు. 2017లో వీళ్లిద్దరూ విడాకులు తీసుకున్నారు. మరోవైపు జానీ డెప్ తో విడాకులకు ముందే ప్రముఖ బిజినెస్ మ్యాన్ ఎలన్ మస్క్ తో అంబర్ డేటింగ్ చేసింది. 2016-18 మధ్య అంబర్-మస్క్ డేటింగ్ లో ఉన్నారు. ఆ సమయంలోనే వీళ్లిద్దరూ పిల్లల్ని కనాలనుకున్నారని.. అప్పుడు కుదరకపోవడంతో ఎగ్ ఫ్రీజింగ్ చేసుకున్నారని, వాటితోనే ఇప్పుడు అంబర్.. ట్విన్స్ కి జన్మనిచ్చిందేనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. మరి పిల్లలకు తండ్రి ఎవరనేది సదరు నటి చెబితే తప్ప క్లారిటీ రాదు.



# క్రీడా వార్తలు | SPORTS NEWS



# బ్యాటర్ల వైఫల్యం...

## బౌలర్ల నిస్సహాయత

'మా ఆటగాళ్లు మంచి టచ్‌లో ఉన్నారు. వాళ్లకు బౌలింగ్ చేయాలంటే నాకే భయంగా ఉంది. బంతి మీద ఏమాత్రం దయ లేకుండా విరుచుకుపడుతున్నారు. నెట్స్‌లో వాళ్లకు బంతులేయడం కూడా కష్టమే'... ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 18వ సీజన్ తొలి మ్యాచ్ ఆడిన అనంతరం సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) కెప్టెన్ కమిన్స్ అన్న మాటలివి. అప్పటికే '300 లోడింగ్' అనే మాట విస్తృత ప్రచారం కాగా... రైజర్స్ జోరు చూస్తే అదేమంత కష్టం కాదనిపించింది. క్రీజులోకి అడుగుపెట్టిన ప్రతి ఆటగాడు ధనాధన్ బాదుడే లక్ష్యంగా దూసుకెళ్తుంటే ఆరెంజ్ ఆర్మీ చరిత్ర సృష్టించడం ఖాయమనిపించింది. మార్చి 23న హైదరాబాద్ వేదికగా రాజస్తాన్ రాయల్స్‌తో ఆడిన తొలి మ్యాచ్‌లో రైజర్స్ 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 286 పరుగులు చేసింది. ముంబై నుంచి రైజర్స్ గూటికి చేరిన ఇషాన్ కిషన్ (47 బంతుల్లో 106; 11 ఫోర్లు, 6 సిక్స్‌లు) తొలి పోరులోనే సెంచరీతో ఆకట్టుకున్నాడు. హెడ్ హాఫ్ సెంచరీ బాదగా... టాప్-5 ఆటగాళ్లంతా 200 పైచిలుకు స్ట్రయిక్‌రేట్‌తో పరుగులు రాబట్టారు. ఛేదనలో రాయల్స్ పోరాడినా రైజర్స్ సునాయాసంగా గెలుపొందింది. దీంతో ఆరెంజ్ ఆర్మీ హాట్ ఫేవరెట్‌గా మారిపోయింది.

### నిలకడ కొనసాగించలేక...

ఉప్పల్ వేదికగానే జరిగిన రెండో మ్యాచ్‌లో హైదరాబాద్‌కు ఓటమి ఎదురైంది. గత సీజన్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌పై రికార్డు విజయం సాధించిన రైజర్స్... ఈ సారి 190 పరుగులు చేసినా దాన్ని కాపాడుకోలేకపోయింది. అయినా ఒక్క ఓటమే కదా అని అభిమానులు పెద్దగా ఆలోచించలేదు. విశాఖపట్నం వేదికగా ఢిల్లీతో జరిగిన మూడో పోరులో మనవాళ్ల డొల్లతనం బయటపడింది. హిట్టర్లంతా విఫలమవడంతో ఒక దశలో 37 పరుగులకే 4 వికెట్లు కోల్పోయింది. కొత్త కుర్రాడు అనికేత్ సిక్సర్లతో రెచ్చిపోవడంతో కాస్త పరువు నిలబెట్టుకున్నా... మ్యాచ్‌లో మాత్రం పరాజయం తప్పలేదు. ఇక కోల్‌కతాతో పోరులో అయితే 201 పరుగుల లక్ష్యఛేదనలో 16.4 ఓవర్లలో 120 పరుగులకే జట్టు ఆలౌటైంది. ఒక్కరంటే ఒక్కరూ కాస్త పోరాడే ప్రయత్నం చేయలేదు. ఈ పరంపర ఇలాగే కొనసాగుతూ గుజరాత్ చేతిలోనూ చెత్తగా ఓడింది. దీంతో పెంచుకున్న ఆశలన్నీ పేకమేడలా కూలిపోగా... వాస్తవ పరిస్థితి అభిమానులకు సైతం అర్థం అయింది.



### అభిషేక్ సెంచరీతో ఊపు...

జట్టంతా నిరాశలో కూరుకుపోయిన దశలో అభిషేక్ శర్మ తిరిగి ఆరెంజ్ ఆర్మీలో జవసత్వాలు నింపాడు. ఇక ముందంజ వేయడం కష్టమే అనుకుంటున్న సమయంలో ఉప్పల్ వేదికగా పంజాబ్‌తో జరిగిన పోరులో అభి 'షేక్' ఆడించాడు. మొదట పంజాబ్ 245 పరుగులు చేయగా... భారీ లక్ష్యఛేదనలో హైదరాబాద్ అదరక బెదరక ఎదురు నిలిచింది. వరుస వైఫల్యాలతో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ ఈ మ్యాచ్‌లో 55 బంతుల్లోనే 141 పరుగులతో ఉప్పల్ స్టేడియాన్ని హోరెత్తించాడు. సెంచరీ అనంతరం అతడు జేబులో నుంచి ఓ కాగితం తీసి చూపడం హైలైట్‌గా నిలిచింది. 'ఇది ఆరెంజ్ ఆర్మీ కోసం' అనే ఆ అక్షరాలతో ఒక్కసారిగా జట్టులో నూతనోత్తేజం కనిపించింది. అభిషేక్‌తో పాటు హెడ్ కూడా ధడధడ లాడించడంతో సన్‌రైజర్స్ మరో 9 బంతులు మిగిలుండగానే కొండంత లక్ష్యాన్ని ఛేదించింది. సమస్యలన్నీ తీరినట్లే... తిరిగి విజయాల బాటపడతాం అని కెప్టెన్ విశ్వాసం వ్యక్తం చేయగా... ఇదే దూకుడు కొనసాగించాలని అభిమానులు ఆశించారు.

### మళ్లీ అదే తీరు...

పంజాబ్‌పై గెలుపుతో వచ్చిన ఉత్సాహాన్ని రైజర్స్ కొనసాగించలేకపోయింది. తదుపరి ముంబైతో వరుసగా జరిగిన రెండు మ్యాచ్‌ల్లోనూ రైజర్స్ పరాజయం పాలైంది. వాంఖడేలో ఓ మాదిరి పోరాటం అయినా కనబర్చిన కమిన్స్ సేన... ఉప్పల్‌లో అయితే అప్పనంగా మ్యాచ్‌ను ప్రత్యర్థి చేతుల్లో పెట్టింది. ఈ సీజన్‌లో చెత్త ప్రదర్శన చేస్తున్న చెన్నైపై గెలిచిన హైదరాబాద్... గుజరాత్ చేతిలో రెండో సారి కూడా ఓడింది.



# టెస్టుల్లో అద్భుతం..

## కానీ వన్డే, టీ20లలో మాత్రం వేస్ట్!

టీమిండియా స్టార్ క్రికెటర్ రిషభ్ పంత్ (Rishabh Pant) బ్యాటింగ్ తీరుపై భారత మాజీ ఆటగాడు సంజయ్ బంగర్ (Sanjay Bangar)విమర్శలు గుప్పించాడు. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో పంత్ ఇంకా నేర్చుకునే దశలోనే ఉన్నాడని అన్నాడు. వన్డే, టీ20 క్రికెట్‌లో సరైన షాట్ల ఎంపిక విషయంలో ఇప్పటికీ అతడు తడబడుతుండటం ఇందుకు నిదర్శనం అని పేర్కొన్నాడు.

**అత్యంత ఖరీదైన ఆటగాడిగా**

ఐపీఎల్ 2025 (IPL 2025) మెగా వేలంలో రిషభ్ పంత్‌ను లక్నో సూపర్ జెయింట్స్ ఏకంగా రూ. 27 కోట్లకు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. తద్వారా క్యాష్ రిచ్ లీగ్‌లో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఈ ఉత్తరాఖండ్ వికెట్ కీపర్ బ్యాటర్ చరిత్ర సృష్టించాడు.

**చెత్త ప్రదర్శన**

అయితే, ఆట విషయంలో మాత్రం పంత్ తుస్సుమనిపించాడు. ఇప్పటి వరకు పది ఇన్నింగ్స్ 12.80 సగటుతో.. 99.22 స్ట్రైక్‌రేటుతో 128 పరుగులే చేశాడు. పంత్ ఐపీఎల్ ఆడటం మొదలుపెట్టిన నాటి (2016) నుంచి అతడి కెరీర్‌లో ఇదే అత్యంత చెత్త ప్రదర్శన అని చెప్పవచ్చు.

**టెస్టుల్లో అద్భుతం.. కానీ వన్డే, టీ20లలో మాత్రం వేస్ట్!**

లక్నో కెప్టెన్‌గా ఫర్వాలేదనిపిస్తున్నా.. బ్యాటర్‌గా, వికెట్ కీపర్‌గా పంత్ విఫలం కావడం తీవ్రమైన విమర్శలకు దారి తీసింది.

ఈ నేపథ్యంలో కామెంటేటర్ సంజయ్ బంగర్ మాట్లాడుతూ.. "వైట్ బాల్ క్రికెట్‌ను పూర్తిగా అర్థం చేసుకోవడంలో పంత్ తడబడుతున్న విషయాన్ని మనం గుర్తించాల్సిన అవసరం ఉంది. 50, 20 ఓవర్ల ఫార్మాట్లో అతడి ఆట గొప్పగా లేదు. అయితే, టెస్టు క్రికెట్‌లో మాత్రం అతడొక అద్భుతమైన బ్యాటర్. సంప్రదాయ ఫార్మాట్లో అతడి ఆటకు పేరు పెట్టే పనేలేదు. కానీ ఈ ఐపీఎల్ సీజన్లో అతడు అవుటైన విధానం చూస్తుంటే.. స్కూప్ షాట్లు ఆడేందుకు అతడు విఫలయత్నం చేసిన తీరును గమనించవచ్చు" అని స్టార్ స్పోర్ట్స్ షోలో పేర్కొన్నాడు.

**వారం పాటు వాయిదా**

అదే విధంగా.. రిషభ్ పంత్ బ్యాటింగ్ టెక్నిక్ సరిగా లేదని సంజయ్ బంగర్ ఈ సందర్భంగా విమర్శించాడు. తనలోని అత్యుత్తమ బ్యాటర్ ఆడే విధానాన్ని పంత్ మర్చిపోయాడని.. అందుకే ఇలా విఫలమవుతున్నాడని అభిప్రాయపడ్డాడు. కాగా ఐపీఎల్ 2025లో పంత్ సారథ్యంలో లక్నో సూపర్ జెయింట్స్ ఇప్పటికి పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని.. ఐదు గెలిచి.. ఆరింట ఓడింది. తద్వారా పది పాయింట్లతో పట్టికలో ఏడో స్థానంలో కొనసాగుతోంది. ఇక భారత్ పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో ఐపీఎల్ 2025ని వారం పాటు వాయిదా వేస్తున్నట్లు బీసీసీఐ శుక్రవారం ప్రకటించిన విషయం తెలిసిందే.

### టీమిండియా తరపున ఇలా..

టెస్టుల్లో రిషభ్ పంత్‌కు మెరుగైన రికార్డు ఉంది. ఇప్పటికి 43 మ్యాచ్‌లు ఆడి 2948 పరుగులు చేశాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాటర్ ఖాతాలో ఆరు టెస్టు సెంచరీలు ఉన్నాయి. అయితే, వన్డేల్లో 31 మ్యాచ్‌లలో కలిపి పంత్ కేవలం 871 పరుగులు మాత్రమే చేయగలిగాడు. 76 అంతర్జాతీయ టీ20లలో కలిపి 1209 పరుగులు సాధించగలిగాడు. ఇక ఐపీఎల్‌లో మొత్తంగా 122 మ్యాచ్‌లు పూర్తి చేసుకుని 3412 రన్స్ తన ఖాతాలో జమ చేసుకున్నాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com